SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ శనివారం 28—11—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 234 6 పుటలు 12 పైసలు

ఆంధ్ర పత్రిక వారపత్రిక
చందా వివరాలు

	పేరెంటువారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
సంవత్సర చందా	20—80	26—00
అర్ధ సంవత్సరం	10—40	13—00
మూడు నెలలకు	5—20	6—50
నమూనా ప్రతి	0—40	

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	పోస్టు ద్వారా	పేరెంటువారా
సంవత్సర చందా	54—00	44—00
అర్ధ సంవత్సరం	27—00	22—00
3 మాసములు	13—50	11—00
నెల చందా	4—50	3—75

మే నేజరు,
ఆంధ్ర పత్రిక.

303477

మాగాణిపంటలో 30% మెట్టపంటలో 25% గరిష్టకౌలుగా నిర్ణయం

కౌలుదారీబిల్లులో సంయుక్త పరిశీలక సంఘం మార్పులు

దేవాదాయ భూములకు మినహాయింపు : ముఖ్యమంత్రిచే అసెంబ్లీకి నివేదిక సమర్పణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 27 :

మాగాణి భూములలో కౌలుదారు పండించే మొత్తం పంటలో భూకామందుకు చెల్లించవలసిన కౌలు గరిష్ఠ మొత్తాన్ని 30 శాతంకు, మెట్ట పొలాల విషయంలో యీ మొత్తాన్ని 25 శాతంకు పెంచాలని, రాష్ట్ర ఉభయ శాసన సభల సంయుక్త సెలక్టు కమిటీ సిఫార్సు చేసింది.

బావులు మొదలైనవి మినహా యితర జలధారాలు గల భూమిలో కవులుదారు పండించే మొత్తం పంటలో భూకామందుకు చెల్లించవలసిన కవులుగరిష్ఠ మొత్తాన్ని 30 శాతంకు, జలధారాలు లేని భూమి సహా మిగతా అన్ని రకాల భూములోను కవులుదారు పండించే మొత్తం పంటలో భూకామందుకు చెల్లించవలసిన కవులు గరిష్ఠ మొత్తాన్ని 25 శాతంకు పెంచాలని సెలక్టు కమిటీ సిఫార్సులో ఉన్నది. 1970 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) కవులుదారు (సవరణ) బిల్లులో, మాగాణికవులు 25 శాతంగాను, మెట్టకవులు 20 శాతంగాను పేర్కొనడం జరిగిఉన్నది.

సెలక్టు కమిటీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, బిల్లుపై సెలక్టు కమిటీ నివేదికను నేడు శాసన సభకు సమర్పించారు.

కవుళ్ళు, కవులు కాల పరిమితి నిర్ణయానికి సంబంధించిన నిబంధనల నుంచి దేవాదాయ భూములను మినహాయించాలి అని కూడా సెలక్టు కమిటీ సిఫార్సు చేసింది. ఈ నివేదిక కమిటీలోని మెజారిటీ సభ్యుల ఆమోదం పొందినట్టిది.

భూములు గలవారు, కవులుదారుల అదీనంలో ఉన్న భూములను స్వంత వ్యవసాయం నిమిత్తం స్వాధీన పర్చుకోవచ్చునని కూడా నివేదిక పేర్కొన్నది. భూకామందు స్వంత వ్యవసాయానికిగాను ఆవిధంగా భూమిస్వాధీన పర్చుకున్న తర్వాత ఆ భూకామందు స్వంత వ్యవసాయం క్రింద ఉండే భూమి విస్తీర్ణం మూడు కుటుంబ కమతాలకు మించరాదు. కుటుంబ కమతం పరిమితికన్నా తక్కువ విస్తీర్ణం గల భూమి యజమానులు, నాలుగు మాసాల నోటీసు యిచ్చి ఏ సభ్యుడు అటు కైనా దానిని స్వాధీన పరుచుకోవచ్చును.

సెలక్టు కమిటీలోని శ్రీ ఆర్. సత్యనారాయణరాజు, (మార్క్సిస్టు), కె. గోవిందరావు (మితవాద కమ్యూ), డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (సంస్థా కాంగ్రెసు) శ్రీ వై. వెంకటరావు ఈ నివేదికకు అసమ్మతి తెలిపారు.

కుమరప్ప సంఘం, రాష్ట్ర న్యాయ సంఘం సిఫార్సు చేసినట్టు పై నర్హత, విధవలు, రక్షణ సిబ్బంది మినహా యితరుల విషయంలో కవులు పద్ధతిని రద్దు పరచాలని, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, శ్రీ వై. వెంకటరావు తమ సంయుక్త అసమ్మతి పత్రంలో పేర్కొన్నారు.

మాగాణి, మెట్ట భూముల కవులుదార్లు వరుసగా 30 శాతం, 25 శాతం ఇవ్వలసిన చెల్లించవలసి ఉన్నది గనుక, బిల్లులోని 3వ క్లాజులో కవుల నిర్ణయానికి సంబంధించి గరిష్ఠ అనే పదాన్ని తొలగించాలని, లేక పోతే గ్రామాలలో ఉద్రిక్తత పెరిగి న్యాయ సంబంధమైన గొడవలు పెరుగుతాయి వారు అన్నారు.

పాలాలలో కుప్ప కూర్చే సమయానికి

(మిగతా 4 వ పేజీలో)



తూర్పు పాకిస్తాన్ కు భారత సహాయం

లోక్‌సభలో ప్రశంస: సహాయ స్వీకరణకు పాక్ అనుమానాలపట్ల సభ్యుల విచారం

న్యూఢిల్లీ, నవంబరు 27 :

తూర్పు పాకిస్తాన్ తుపాను బాధితులకు త్వరగా, పెద్ద ఎత్తున సహాయం అంద జేసినందుకు లోక్‌సభలో నేడు సభ్యులు ప్రభుత్వాన్ని ప్రశంసించారు. అయితే మానవతా దృష్టితో భారత్ యిచ్చిన సహాయాన్ని పాకిస్తాన్ అధికారులు 'అనుమానించడం' పట్ల సభ్యులు విచారం వ్యక్తం చేశారు.

తూర్పు పాకిస్తాన్ తుపాను బాధితులకు భారత సహాయాన్ని పాకిస్తాన్ నిరాకరించడం, దానిపై ప్రభుత్వ భావం గురించి, పి. ఎస్. పి. సభ్యులు శ్రీయుతులు నాథ్‌పాయ్, హేంబారువా సంస్థాకాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి శారదా ముఖర్జీ, ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ ఎస్. పి. రూపా ప్రతిపాదించిన వాయిదా తీర్మానం పై నేడు సభలో చర్చ జరిగింది.

భారత సహాయాన్ని పాకిస్తాన్ అనుమానించేలా మాట్లాడేందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, పాకిస్తానీ అధ్యక్షునితో సమావేశాలు జరపాలన్న శ్రీ నాథ్‌పాయ్ సూచనను విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ తోసివేశారు.

భారత సహాయాన్ని పాకిస్తాన్ ఎందుకు అనుమానించడం లేదని ప్రశ్నించజాలరని ఆయన అన్నారు. పాకిస్తాన్‌కు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయటం సక్రమం కాదని ఆయన చెప్పారు. పాకిస్తాన్‌కు అనుమానమైన వాటిపై సర్వే చేయడం మంచిదని ఆయన అన్నారు. పలువురు అమలు పరచిన పథకాల, పరికరాల రవాణాకు పౌర కార్మికుల, రవాణా విమానాలు యిస్తామని చేసిన ప్రతిపాదనను పాకిస్తాన్ తిరస్కరించిందని ఆయన తిరిగి తప్పుపట్టకుండా సేవల ప్రజలతో ధ్రువీకరించారు.

—:o:—

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పల నిర్ణయం

శాసన సభలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 27: విశాఖపట్నంలో స్థాపించే ఉక్కు కర్మాగారాన్ని నిర్ణయం జరిగినదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ శాసన సభకు అన్నారు.

ఈ ఉక్కు కర్మాగారం బాలచెర్వు ప్రాంతంలో నెలకొల్పబడుతుందని, దీనికి ఎంత స్థలం ఎక్కడ నుంచి ఎక్కడివరకు కావలన్నది నిర్ణయం చేయవలసి వున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

కేంద్రఉక్కుమంత్రి శ్రీ టి. ఆర్. భగత్‌ను విశాఖపట్నం సందర్శించమని తాము ఆహ్వానించామని, అయన విశాఖపట్నం వచ్చినప్పుడు తాముకూడా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కొందరితో అక్కడ వుంటామని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలో నెలకొల్పబడే కేంద్రరంగ ప్రాజెక్టులలో ఉద్యోగాలలో నియామకం విషయంలో రాష్ట్ర ప్రజల శ్రేయస్సు పరిరక్షింపబడేట్టు తాను చూడగలనని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. గోవిందరావు విశాఖలో ఉక్కు కర్మాగారం స్థలాన్ని ముఖ్యమంత్రి సందర్శించమన్న విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ, ఈ కర్మాగారంలో ఉద్యోగావకాశాలలో స్థానిక ప్రజల శ్రేయస్సు పరిరక్షింపబడేందుకు నీలంగాతెలుసు వారిని ఉద్యోగాలలో నియమించాలని కోరారు.

రాష్ట్రంలోని కేంద్ర రంగం పథకాలలో స్థానిక ప్రజలకు తగిన వాటాలభించడంలేదని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ జి. లక్ష్మయ్య కూడా ఫిర్యాదు చేశారు.

—:o:—

పోప్‌పాల్‌పై విఫల హత్యాప్రయత్నం

మనిలావిమానాశ్రయంలో దుండగునిఅరెస్ట్

మనిలా, నవంబరు 27 :

పోప్‌పాల్‌పై నేడిక్కడి అంతర్జాతీయ విమానాశ్రయంలో హత్యాయత్నం జరిగింది. హత్యకుప్రయత్నించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.

పోప్‌పాల్ ఆసియా క్రైస్తవ మహాసభలో పాల్గొనడానికి మనిలా వచ్చారు. వీరి వయస్సు 73 సంవత్సరాలు.

పోప్‌పాల్ విమానంలో నుంచి దిగగానే ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ ఆయన సతీమణి, ప్రభుత్వ అధికారులు, మతాధికారులు స్వాగతం చెప్పారు.

ఇంతలో గుంపులో నుంచి ఒక వ్యక్తి ముందుకు త్రోసుకు వచ్చి కత్తి దూసి పోప్‌పాల్ పైకి లంఘించాడు. పోప్‌పాల్‌కు ఎదురుగా నిలబడి వున్న ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు శ్రీ మార్కోస్ వెంటనే ఆ వ్యక్తి చేతి పీట కొట్టారు. కత్తి క్రింద పడింది. ఆ వెంటనే అక్కడ ఉన్న భద్రతా దళం సభ్యులు దుండగుని పట్టుకుని ప్రక్కకు ఈడ్చుకు పోయి పోలీసు అధికారులకు అప్పగించారు.

పౌర విమానయాన సంస్థలోని పోలీసు విభాగం ఉపప్రధానాధికారి కెప్టెన్ ఫ్రాంక్ పెజాస్ పత్రికల వారిలో మాట్లాడుతూ ఆ దుండగుని పేరు బెంజమిన్ మెండాజ అమర్ అని, అతడు బొలీవియా (లాటిన్ అమెరికా) దేశీయుడని వయస్సు 35 సంవత్సరాలని ఫిలిప్పీన్స్‌లో గత మూడేళ్ళుగా ఆర్థిక స్థితిగా పని చేస్తున్నాడని చెప్పారు.

పోప్‌పాల్‌పై ఇతడు దూసిన చాకు అరుంగుళాల పొడవు గలది. భద్రతా దళం సభ్యులు ఈ వ్యక్తిని తీవ్రంగా బాదారు. రక్తం స్రవిస్తున్న గాయాలతో అతడు స్పృహతప్పి పోగా చేతులు కాళ్ళు కట్టివేసి పోలీసులకు అప్పగించిన దృశ్యాన్ని తాను చూడాలని పోప్‌పాల్ తో పాటు విమానంలో వచ్చిన ఒక విలేఖరి చెప్పారు.

పోప్ మత సమస్యల్లో ఆరాధిస్తూ, ప్రచారం చేస్తున్నారని, ఈ ప్రచారం నుండి మానవాళిని తాను విముక్తి చేయదలచినందు హత్య యత్నం చేసిన మెండాజ అంతకు ముందు చెప్పినట్టుగా పేర్కొనబడింది.

పోప్‌పాల్‌ను హత్య చేయడానికి వచ్చే ముందు మెండాజ క్రైస్తవ మతాధికారి దుస్తులు వేసుకున్నాడు.

ఈ సంఘటన జరగడంలో విమానాశ్రయంలో ఘనమైన స్వాగతానికై చేసిన ఏర్పాట్లను ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రద్దు చేశారు.

పోప్‌పాల్‌కు స్వాగతం చెప్పడానికి అయిదు వేల మంది ప్రజలు విమానాశ్రయానికి వచ్చారు.

పోప్ మనిలాలో మూడు రోజులు ఉంటారు.

'ఆసియా ప్రజలకు దేవుని సందేశం చెప్పుటకు నేనిక్కడకు వచ్చాను. దూర ప్రాచ్య దేశానికి పోప్ రావటం ఇదే మొదటి సారి. ప్రస్తుత కాలంలో, ఈ ఖండంలో దేవుని సందేశాన్ని ప్రచారం చేయడం మార్గములను పరిశీలించ నిశ్చయం తీసుకోవడం జరుగుతున్నాము. నేటి మానవుడు అడుగుతున్న సమస్యలకు సమాధానంగా శాశ్వతమైన, విశ్వజనీనమైన సందేశం ఇవ్వటానికి మనం ప్రయత్నించాలి' అని పోప్‌పాల్ విమానాశ్రయంలో ప్రసంగిస్తూ చెప్పారు.

370 లక్షల జనాభా గల ఫిలిప్పీన్స్‌లో మాటికి 80 మంది రోమన్ కాథలిక్కులు ఉన్నారు.

రాష్ట్రపతికి పోప్‌పాల్ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవంబరు 27 : భారత్ మీదుగా విమానంలో విన్న రాత్రి డాకాకు వెడుతున్న పోప్‌పాల్ భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపారు.

పోప్‌పాల్ తన సందేశంలో ఇలా తెలియ జేశారు:

నేను లోగడ భారత్ వచ్చినప్పుడు నా పట్ల చూపిన ఆదరాభిమానాలను నేను మరువలేదు. మీకు భారత ప్రజలకు నా హృదయ పూర్వకమైన గౌరవ పురస్సరమైన అభినందనలు తెలుపుతున్నాను.

గ్రామీణులకు బుణతీర్మానంలో అదనపు సహాయం ఆవశ్యకత

రాష్ట్రప్రభుత్వాలతో కేంద్రం చర్చించగలదని రాజ్యసభలో మంత్రి శ్రీ షిండే ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 27 :

గ్రామీణ ప్రాంతాలలో ప్రస్తుత ఋణ తీర్మానాల పట్టాలు పరిధిని చోట గ్రామీణుల ఋణ తీర్మానానికి అదనపు సహాయానికి చర్యలు తీసుకోవలసిన అవసరతను గురించి రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్రం చర్చించగలదని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు రాజ్యసభలో తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలలో బలహీనవర్గాల ఋణబాధలు తీవ్రం కావడం, వడ్డీ వ్యాపారస్థుల దోపిడికి వారు గురి కావడంపై నేడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ చిత్తబసు, తదితర సభ్యులు తమ ఆందోళన వ్యక్తపరచారు.

రిజర్వు బ్యాంకు గ్రామీణ పరపతి, ఋణాలను గురించి వచ్చే ఏడాది నర్వే ప్రారంభించగలదని మంత్రి చెప్పారు.

ఆదివాసులు, భూమిలేని రైతులు వడ్డీ వ్యాపారస్థుల దోపిడికి కురికాకుండా ప్రత్యేక చర్యలు గైకొనవలసి వున్నదన్న శ్రీ ఎస్. జి. గోరే సూచనతో మంత్రి ఏకీభవించారు. చిన్న రైతులకోసం ఈవరకే చేపట్టబడిన పథకాలు ఆదివాసులు, ఇతర బలహీనవర్గాల పరపతి అవసరాలను కొంతవరకు తీర్చగలవని ఆయన చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో వాణిజ్య, సహకార బ్యాంకుల ద్వారా పరపతి సౌకర్యాల విస్తరణకు కృషి కొనసాగుతున్నదని శ్రీ షిండే తెలిపారు. అయితే దీనికి కొంత వ్యవధి పడుతుందని, వచ్చేతాకికి 50 నుంచి 60 శాతం పరపతి అవసరాలు ప్రయివేటు వడ్డీ వ్యాపారస్థుల ద్వారా తీరుతున్నట్టు కనిపిస్తున్నదని ఆయన అన్నారు. సంపన్న లైన రైతుల ఋణభారం తగ్గినట్టు కనిపించగా, చిన్న రైతుల ఋణభారం మాత్రం పెరిగిందని ఆయన చెప్పారు.

వ్యవసాయ రంగంలో అధునికీకరణ కార్యక్రమం కొనసాగుతున్న పరిస్థితిలో పరపతి పెరగగలదని, వడ్డీ వ్యాపారస్థులనుంచి డబ్బు తీసుకోవడం కూడా పెరుగుతుందని, ఇది అనివార్యమని మంత్రి అన్నారు. ఇందుకుగాను చిన్న రైతులకోసం ప్రత్యేక ఋణ సహాయక చర్యలు గైకొనవలసి వున్నదని దాదాపు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు యీ విషయమై తమ అభిప్రాయాలు చేసినా, ఇంతవరకు తీసుకున్న చర్యలు తగినవి కొన్ని రాష్ట్రాలు గుర్తించినవని ఆయన అన్నారు.

1961—62 లో రిజర్వు బ్యాంకు జరిపిన సర్వే ప్రకారం గ్రామీణ పరపతి 2 వేల కోట్ల రూపాయల మేరకు కలదని ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ జగన్నాథ సహాడియా చెప్పారు.

వాల్గల ప్రణాళిక అంతానికి గ్రామీణ పరపతి అవసరాలు 4 వేల కోట్ల రూపాయల మేరకు పుండగలవని శ్రీ ఎస్. ఎస్. భండారికి శ్రీ షిండే తెలియజేశారు.

చిన్న రైతులకు వస్తువుల రూపంలో పరపతి సౌకర్యాలు కల్పించే అవకాశాన్ని శ్రీ ఎస్. ఎస్. మిశ్రా (నల్గొండ) మంత్రినుమాధానమిస్తూ, సాధ్య మయినంతమేర ఎరువులు, విత్తనాలు ముట్టగలవని స్వల్పకాలిక పరపతి సర్దుతిపై నమ్మలు చేయాలని తలపెట్టడం జరిగిందన్నారు.

చెల్లింపుల భారాన్ని తగ్గించేందుకు బలహీన వర్గాలకు దీర్ఘకాలిక ఋణాలు మంజూరు చేస్తారా? అని శ్రీ ఎ. జి. కులకర్ణి ప్రశ్నించగా, తక్కువ వడ్డీ రేట్లకు చిన్న రైతులకు బ్యాంకు ఋణాలు ఇచ్చే సమస్య పరిశీలనకు రిజర్వు బ్యాంకు ఒక సంస్థాన్ని ఇదివరకే నిర్మాణం చేసిందని శ్రీ షిండే చెప్పారు. కాగా 80 జిల్లాలలో చిన్న రైతులకోసం తలపెట్టిన పథకం కింద, బిల్లుకు 50 లక్షల మేరకు రైతులు సెట్టుబడికి సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు

రైతుల పాస్‌పుస్తకాల ముద్రణ వ్యవహారంలో అవకతవకలు

శాసనసభలో సభ్యులప్రశ్నలు: వారంరోజుల్లో వివరాలు తెలుపగలమని మంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 27 : విజయవాడలో ఉన్న ఒక ముద్రణాలయానికి పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రచురించినందుకు గాను ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటె ఎక్కువగా చెల్లించిన వ్యవహారంపై రాష్ట్ర శాసన సభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్ష సభ్యులు తీవ్రమైన ఆగ్రహావేశాలను వ్యక్తపరచారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) వేసిన ప్రశ్నకు విద్యుచ్ఛక్తి, శాఖామంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు సమాధానమిస్తూ 1966లో రెవిన్యూ బోర్డు కోరిన వివరణపై ప్రభుత్వ ముద్రణా వ్యవహారాల డైరెక్టర్‌గా ఉన్న శ్రీ విఠల్‌రావు ఒక పుస్తకానికి అయిదు పైసల చొప్పున ముద్రణ ఖర్చు నిర్ణయించారని, అయితే విజయవాడలో నాలుగు అక్షర పుస్తకాలు ముద్రించిన ముద్రణాలయం అప్పటి కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ జయకర్ జాన్సన్‌తో వచ్చిన ఒప్పందాన్ని అనుసరించి 106542 రూపాయలు వసూలు చేయడం జరిగిందని, ఎక్కువగా డబ్బు ఇచ్చినట్టు వచ్చిన ఫిర్యాదులను ఆనుసరించి ఆ తర్వాత తేమ దర్యాప్తు చేయగా, ఈ వ్యవహారంలో కొన్ని అవక తవకలు జరిగినట్టు బయట పడిందని, అప్పుడు కొనుగోలు క్రమం శిక్షణ వ్యవహారాల న్యాయ స్థానానికి సంపడం జరిగిందని మంత్రి అన్నారు.

మంత్రి ఇచ్చిన సమాధానంలో తృప్తిపడని సభ్యులు, ఆ ముద్రణాలయం యజమాని, పేనేజరు పేర్లు, డబ్బు మంజూరు చేసిన ప్రభుత్వ అధికారి, అతని హోదా మొదలైన సమాచారం సభకు అందచేయాలని పట్టుపట్టారు. ఆ అధికారి ఏ మంత్రికైనా బంధువా అనే విషయం కూడా చెప్పాలని శ్రీ ప్రగడ కొటయ్య (కాం) ప్రశ్నించారు.

ఈ వ్యవహారం వ్యాయస్థానం ముందు నున్నదుమనని సభ్యులు అడిగే సమాచారం సభ ముందు పెట్టడం సముచితం కాదేమో నని మంత్రి అనగా, నిలబడినంత ఎక్కువ సమాచారం అంద జేయాలని ఉప సభాపతి శ్రీ వానుడేవనాయక్ ఆదేశించారు. ఒక వారం రోజులలో నిలబడినంత సమాచారం సభకు అందజేస్తామని మంత్రి హామీ యిచ్చారు.

—:o:—

కొద్ది రోజుల్లో మంత్రిత్వశాఖల పునర్విభజన

శాసన సభలో ముఖ్యమంత్రి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 27: తాము నిర్వహించిన మంత్రిత్వశాఖలకు సంబంధించిన అన్ని ప్రశ్నలకు తాము శాసన సభలో సమాధానం చెబుతామని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ రాష్ట్ర శాసన సభలో ప్రకటించారు.

గత శాసన సభా సమావేశంలో మంత్రిత్వశాఖల పునర్విభజన చేస్తానని ముఖ్యమంత్రి హామీ యిచ్చారని ఇప్పుడు ఆ హామీ ఏడవళో పూర్తవుతుందని ఒక సభ్యుడు అడుగగా ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు. గత సమావేశంలో ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న శాఖలకు సంబంధించిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సభలో పూర్తి సమాధానం చెప్పడం సాధ్యపడలేదు. ఇప్పుడు కూడా ఎవరి మంత్రులు సమాధానం చెప్పడంపట్ల, ప్రతిపక్ష సభ్యులు తీవ్రవిమర్శలు తెలిపారు. దానిపై కొద్ది లోటులతో మంత్రిత్వశాఖల పునర్విభజన చేయనున్నట్టు ముఖ్యమంత్రి సభకు సూచించారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రస్తుతం సాధారణ పరిపాలన, సమాచారం బాధ్యతలు, అబ్కారీ, మద్యనిషేధం, గిరిజన సంక్షేమం, న్యాయ, జైళ్ళు, శాసన సభా వ్యవహారాలను నిర్వహిస్తున్నారు.

మంచినీటిపథకాలఅమలుకు రు14కోట్లుఋణం

ఎల్.ఐ.సి.ని రాష్ట్రప్రభుత్వం కోరినటు శాసనసభలో మంత్రి రామస్వామి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు, 27 .

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి కొరత సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం జాతీయ బీమా సంస్థను రు 14 కోట్లు ఋణసహాయం కోరింది.

పంచాయితీరాజ్య శాఖామంత్రి శ్రీ తోట రామస్వామి నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో యీ విషయం వెల్లడి చేశారు.

అనేక రక్షిత నీటి సరఫరా పథకాలను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని కాని ఒక్కటి కూడా అమలు జరగక పోవడం, లేక పద్ధతులో ఆపివేయడంజరిగిందనీ, అమలు జరిగిన బహు కొన్ని పథకాలు సరిగా పని చేయకుండా పోతున్న పరిస్థితి ఉందనీ సభ్యులు విమర్శించినప్పుడు పంచాయితీ రాజ్య మంత్రి పై సమాధానం ఇచ్చారు.

కేంద్రంపైన ఒత్తిడి తెచ్చి ఆర్థిక సహాయం పొంది త్వరణమే యీ పథకాలను చేపట్టాలనీ, ప్రభుత్వం మంజూరు చేసిన దాదాపు రెండు వందల పథకాలలో ఒక్కటి కూడా సరిగా చేపట్టని స్థితి ఉన్నదనీ శ్రీ పూల సుబ్బయ్య (మి.కమ్యూ) అన్నారు.

జీవితబీమా సంస్థ పంచాయితీలకు ఇందు కోసం ఋణ సహాయం చేసే పక్షంలో ప్రభుత్వం అందుకు పూనుకుంటుందా అని శ్రీ కె. గోవిందరావు (మి. క) ప్రశ్నించగా, ప్రభుత్వమే జీవితబీమా సంస్థ నుంచి ఋణ సహాయం పొందజాలుతున్నదని గిరి అని మంత్రి అన్నారు.

నీటి రవాణా సౌకర్యాల అభివృద్ధి

రాష్ట్రంలో నీటి రవాణా సౌకర్యాల అభివృద్ధి నిమిత్తం నాలుగవ ప్రణాళికలో రు 7768 వేలు, ఐదవ ప్రణాళికలో రు. 770 లక్షలు కేటాయించాలని కేంద్ర అంతర్ దేశీయ నీటి రవాణా సంఘం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసినదని ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు తెలియచేశారు.

నాలుగవ ప్రణాళికలో కేటాయించే డబ్బులో రు 60 లక్షలు బకింగ్‌హాం కాల్వ అభివృద్ధి కోసం వినియోగించాలని కూడా ఆ సంఘం అభిప్రాయం పడిందని ఉపముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ తులాబంధుల నాగేశ్వరరావు (కొ.కాం) వేసిన ప్రశ్నపై వచ్చిన ఉపప్రశ్నలకు జవాబిస్తూ, రాష్ట్ర అవసరాలను కేంద్ర సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం వివరంగా తెలియచేస్తుందనీ. రాష్ట్ర ప్రభుత్వం కోరిన పథకాలలో కళింగపట్నం ప్రధాన కాలువ నుల్లింపు పథకం, విజయవాడను బందరుతో కలిపే పథకం కూడా ఉన్నాయని శ్రీ వరసింగరావు తెలిపారు.

ప్రభుత్వ భవనాలలోని ప్రయివేటు సంసలు

ప్రభుత్వ భవనాలలో అద్దెకు ఉంటున్న ప్రయివేట్ సంస్థలను తీర్చివంత వరకు ప్రభుత్వం ఖాళీ చేయించి, ఆ భవనాలకు ప్రభుత్వ కార్యాలయాలను తరలిస్తుందని

(మిగతా 4 వ పేజీలో

దక్షిణ రైల్వే

బహిరంగ ప్రకటన

తేది 24—11—1970 నాడు వేళాంతరమై మరియు ఉప్పెనులి స్టేషనుల మధ్యగం 624/8 కిలోమీటరువద్ద కావుడంలేని లెవెల్ క్రాసింగ్ వద్ద నెం. MSY 8399 బస్సు నెం. 101 మద్రాస్—రామేశ్వరం ఎక్స్‌ప్రెస్‌లో ఢీ కొన్నందువలన జరిగిన సై లెవల్ క్రాసింగ్ ప్రమాదము విషయమై తేది 27 నవంబరు 1970 శుక్రవారం మధ్యాహ్నం 2—30 గంటల నుండి రామనాథపురం రైల్వే స్టేషనునందు రైల్వే అధికారులు విచారణ జరిపెదరు. ఈ ప్రమాదమును గురించిగాని మరియు యీ ప్రమాదమునకు సంబంధించిన విషయాలను గురించిగాని యెవరికైన తెలిసియున్నవా, లేక, యీ విషయములో సాక్ష్యము యివదలచి యున్నవా, రామనాథపురం రైల్వే స్టేషనునందు తేది 27—11—1970 మ॥ 2—30 నుండి సాక్ష్యము ఇవ్వవచ్చును లేదా చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్, దక్షిణరైల్వే మద్రాస్—3. వారికి వ్రాయవచ్చును.

మద్రాస్—3
తేది 25—11—1970 } జనరల్ మేనేజరు.

భారత ప్రభుత్వము

భాభా అటామిక్ రిసర్చ్ సెంటర్

SHAR ప్రాజెక్టు

6 వ ఫ్లోర్, శాస్త్రి భవన్, 35, హాడోస్ రోడ్, మద్రాస్—6

టెండరు నోటీసు నం. PE/SHAR/10

SHAR ప్రాజెక్టు, శ్రీహరికోట, (వయా) మూలూరుపేట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద ఈ క్రింద తెలిపిన పనులు చేయుటకు కేంద్ర పి. డబ్ల్యు. డి., ఎం. ఇ. ఎస్., రైల్వేస్ మరియు రాష్ట్ర పి.డబ్ల్యు.డి. వారిచే ఆమోదింపబడిన కట్టడాలలో పేరుగల కంట్రాక్టర్ల నుండి ఇండియా గ్రామెడెంటు తరపున చీఫ్ ఇంజనీర్ టెండర్లు కోరుచున్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు [SHAR], 6వ ఫ్లోర్, శాస్త్రి భవన్, 35, హాడోస్ రోడ్, మద్రాసు—6 వారి ఆఫీసునందు అందుకొనబడును.

క్రమ సం.	పని వివరము	సుమారు ఖరీదు	ఎర్నెస్ట్ మనీ డిపాజిట్టు	టెండరు డాక్యుమెంటు ఖరీదు
	శ్రీహరికోట దీవియందలి SHAR ప్రాజెక్టు వద్ద పవర్ సప్లయి ఉపయోగించుకొనుట.	రు.	రు.	రు.
	i] స్టేజ I—A ...	1,15,000	2,875	15.45
	ii] స్టేజ I—B ...	1,34,000	3,350	

టెండరు పరతులు, డాకుమెంట్లను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, SHAR ప్రాజెక్టు, 6 వ ఫ్లోర్, శాస్త్రి భవన్, 35, హాడోస్ రోడ్, మద్రాసు—6 వారినుండియు లేక సూపరింటెండింగ్ ఇంజనీరు [డిజైన్స్], ఆర్కిటెక్చరల్ & సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, భాభా అటామిక్ రిసర్చ్ సెంటర్, ట్రాంబే, బొంబాయి—85 వారి మండీయు పని దినములలో ఉ. 10 నుండి సా. 4 గంటల మధ్య తేది 30—11—70 నుండి 22—12—70 వరకు పైన తెలుపబడిన నిర్ణీత ధరకు, తనిన వర్షమువకు వెలిసిన కంట్రాక్టరుగా రిజిస్టరైనట్లు దాఖలాలు చూపి, పొందవచ్చును.

టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, SHAR ప్రాజెక్టు, 6 వ ఫ్లోర్, శాస్త్రి భవన్, 35, హాడోస్ రోడ్, మద్రాసు—6 వారిచే, తేది 24—12—1970 మ. 2—30 గంటల వరకు అందుకొనబడి, అదే దినము వారి ఆఫీసులో మ. 3—00 గంటలకు హాజరుకాగోరు టెండరర్లు లేక వారి ప్రతినిధుల యెదుట తెరువబడును.

టెండరు డాక్యుమెంటులో తెలిపిన విధముగా ఎర్నెస్టు సొమ్ము డిపాజిటును టెండరులో జతపరిచి పంపవలెను. టెండర్లతో ఎర్నెస్టు మనీ డిపాజిటు చెల్లించని టెండర్లు నిరాకరింపబడవచ్చును.

ప్రాజెక్టు యింజనీరు.

మధ్యప్రదేశ్ ప్రభుత్వము

మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీ

ఫలితములు

1970 నవంబరు 24 వ తేదీ మంగళవారం విడిపియందు జరుపబడిన మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీ వదిమూడవ మిని డ్రా ఫలితముల వివరములు :—

ఒక మొదటి బహుమతి రు. 1,00,000 [అన్ని సీరీస్‌లకు కలిపి] M — 0242483

ఒక రెండవ బహుమతి రు. 20,000 [అన్ని సీరీస్‌లకు కలిపి] P — 0132968

మూడవ బహుమతులు పన్నెండు—ఒక్కొక్కటి రు. 1,000

[M, P, S & L సీరీస్‌లందు ఒక్కొక్కదానిలో మూడు]

M 0136969	P 0232738	S 0231481	L 0226695
M 0152792	P 0214216	S 0129646	L 0248067
M 0249782	P 0116744	S 0118027	L 0296057

నాలుగవ బహుమతులు ఎనభై—ఒక్కొక్కటి రు. 100

[M, P, S & L సీరీస్ ఒక్కొక్కదానిలో ఇరవై]

[M, P, S & L సీరీస్‌లలో ఈ క్రింది అంకెలు తమ కడపటి నాలుగు అంకెలుగాగల టిక్కెట్లు]

M 4178	P 1771	S 9091	L 6474

ఐదవ బహుమతులు వెయ్యిన్ని ఆరువందలు—ఒక్కొక్కటి రు. 50

[M, P, S & L సీరీస్ ఒక్కొక్కదానిలో నాలుగువందలు]

[M P, S & L సీరీస్‌లలో యీ క్రింది అంకెలు తమ కడపటి మూడు అంకెలుగాగల టిక్కెట్లు]

M 420	P 453	S 228	L 023
M 843	P 641	S 501	L 739

మధ్యప్రదేశ్ గజెట్‌నందు ప్రకటింపబడు ఫలితములే అధికార పూర్వకమైన డ్రా ఫలితములుగా గుర్తింపవలెను.

13 వ డ్రాలో హెచ్చు టిక్కెట్లు తీసుకొన్న ఏజెంట్ల లిస్టు :

పేరు మరియు అడ్రసు	బహుమతి మొత్తం
1. మెసర్స్ ఫ్రెండ్స్ డిస్ట్రిబ్యూటర్ లాటరీ, సుల్తానియా రోడ్, భోపాల్—1, ఎం. పి.	రు. 2,000
i) మాడర్ బుక్ డిపో, C/O, జెయిన్ గెస్ట్ హౌస్, 6—ఎం, భగత్ సింగ్ మార్కెట్, న్యూఢిల్లీ. ii) మెసర్స్ ఎస్. పాల్, 13/1, ఎం. జి. రోడ్, కలకత్తా—9. iii) నవ్యదేవ్ భారతి, షెడ్ నెం. 100, మోహన్ సింగ్ ప్లేస్, న్యూఢిల్లీ. iv) ఎస్. ఎస్. మార్వాహ, షెడ్ నెం. 102, మోహన్‌సింగ్ ప్లేస్, న్యూఢిల్లీ—1. v) నిరంజన్ సింగ్ కృపాల్‌సింగ్, 259, జంగ్‌పురా ఎక్స్‌టెన్షన్, న్యూఢిల్లీ—1. vi) హిందూస్థాన్ లాటరీ ఏజన్సీ, 7109, పహార్‌వాలి గాలి, పహార్ దీరజ్, ఢిల్లీ—6. vii) మెసర్స్ స్టేట్ లాటరీస్ సెంటర్, మందిర్ కమాటీ రోడ్, భోపాల్—1. viii) డా॥ జి. వి. నరసింహారావు, శేషయ్య స్ట్రీట్, విజయవాడ—1 [ఆంధ్రప్రదేశ్] ix) మెసర్స్ బి. దేవి, ప్రింటర్: మిశ్రీలాల్, C/o, భరత్ లాడ్జి, పట్నా జంక్షన్‌వద్ద, పట్నా (బిహార్.) x) డి. ఎస్. భన్సా, 94, ముకదం గంజ్, జబల్‌పూర్—2 ఎం.పి. & మెసర్స్ సింధ్ ఎంటర్ ప్రైజెస్, పొస్టు బాక్సు యెట్ విద్యా విహార్ పోస్టు ఆఫీసు, భోపాల్—2. ఎం. పి.	రు. 1,000
2. ఇక్బాల్ చంద్ బురానా, 3, కుర్షీద్ మార్కెట్ సిదర్ బజార్, న్యూఢిల్లీ.	రు. 1,000
3. రమేష్ మహేశ్వరి, మెసర్స్ ఎం.పి. లాటరీ ఏజన్సీ, 1/1, సి—2, బి—సెక్టర్, గోవిందపుర, భోపాల్—23 ఎం.పి.	రు. 500

వి. జి. నిగమ్, డైరెక్టర్, ఎం. పి. స్టేట్ లాటరీస్.

ఎం. పి. స్టేట్ లాటరీల మిని డ్రాలు

XIV వ డ్రా తేది 10—12—70, XV వ డ్రా తేది 25—12—70 & XVI వ డ్రా తేది 9—1—1971

ఈ మిని డ్రాలకు ఒక్కొక్కటికి 2 లక్షలు టిక్కెట్లు వంతున M, P, S & L సీరీస్‌లలో విడుదలచేయబడును.

మొదటి బహుమతి రు. 1,00,000 [అన్ని సీరీస్‌లకు కలిపి] రెండవ బహుమతి రు 20,000 [అన్ని సీరీస్‌లకు కలిపి]

ఒక్కొక్క డ్రాలో యితర బహుమతుల సంఖ్య 1,692

మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీలు

మొదటి మూడు బహుమతులకు ఏజెంట్లకు బోనస్ 7% & అమ్మకం చేయబారికి బోనస్ 3 %

బోనస్ మొత్తం బహుమతి మొత్తంలోనే మినహాయింపబడును.

మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీ

మదరాసు రేసులు 1970-71

ఆదివారం 29 నవంబరు 1970

* ది గింప్లీ గోల్డ్ కప్ * ది మేషర్‌పోర్ట్ బ్రిడింగ్ సొసైటీ ఆఫ్ ఇండియా గోల్డ్ కప్ ది బ్రిటిష్ ఆర్.సి.ఆర్.హిల్ నేషనల్ రియల్ కప్

మంగళవారం డిసెంబరు 1 డిసెంబరు 70 ది ఇండిపెండెన్స్ కప్

మైసూరు ప్రభుత్వము

స్టోర్సు కొనుగోలు కాళ నోటీసు

ఎన్‌క్వయిరీ నెం: P9/242/నవంబర్ 70

అవసరపు వ్యాసులు— 6 నవ్వయిక్టె 9—12—1970 తేది సా॥ 4 గంటల వరకు సీల్డు టెండర్లు డైరెక్టర్, స్టోర్స్ పర్చేస్ డిపార్టుమెంటు వారిచే అందుకొనబడును. టెండర్లు పెట్టదలచినవారుదర ఖాస్తులు డైరెక్టర్, స్టోర్స్ పర్చేస్ డిపార్టుమెంటు వారినుండి, టెండర్లు దాఖలు చేయుటకు సవరణమైన టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు దరఖాస్తులతోటాలంగా రు. 3 (మూడు రూపాయల మాత్రము) పంపవలెను. ఈ డబ్బు టెండరు ఫారముల పెట్టు ఒకటికి విడ్డ అంపబడిన ఖరీదు. ఇది తిరగు జమరాదు. టెండరు ఫారములు తేది 7—12 1970 సా॥ 4 గంటల వరకు స్వీకరింపబడును.

నెమ్మదులు పోస్టుద్వారా పంపుట టెండరు ఫారము కేంద్రంద అంగీకరింపబడవు మరియు ఫారములు పి.పి.పి. గా పంపబడవు.

(ఏ ఆర్. రేవణప్ప)
ఫర్ డైరెక్టర్,
స్టోర్స్ పర్చేస్ డిపార్టుమెంట్.

భారత్ పెపీ ప్లేట్ & వెజల్స్ లిమిటెడ్

[భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ]

ప్రకటన నెం. 18/70 కు

సవరణ నోటీసు

తేది 8—11—70 గల మద్రాస్ ఆంధ్ర పత్రికలోను తేది 9—11—70 గల విజయవాడ ఆంధ్రపత్రికలోను రెండవ పేజీలో ప్రకటింపబడిన పై ప్రకటన తాలూకు భర్తీ చేసిన దరఖాస్తులు అందుకొనబడు ఆఖరు తేది "1970 డిసెంబరు 25" అని యీ ప్రకటన యందలి కడపటి పేరాగ్రాఫ్ కడపటి వాక్యంలో పొరబాటున ప్రకటింపబడిన తేదిని "1970 డిసెంబరు 9" అని సవరించి చదువుకొనగోరడమైనది. గాన దరఖాస్తులను పై కంపెనీ పర్సనల్ మేనేజరుకు 25—12—70 కు గాక తేది 9—12—70 నాటికి లేక అంతకుముందే చేరునట్లు పంపవలెను.

రాజ్యాంగ సవరణ బిల్లుపై '2 సార్లు వోటింగ్' ఉదంతం

లోక్‌సభలో తీవ్ర వాగ్వివాదం : తిరిగి దర్యాప్తు జరిపించాలని శ్రీ రంగా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 27 : రాజభరణాల రద్దును కోరుతూ గత మూడేళ్లలో ప్రవేశపెట్టబడిన రాజ్యాంగం 24వ సవరణ బిల్లుపై వోటింగ్ జరిగినప్పుడు కొందరు సభ్యులు రెండుసార్లు వోటింగ్‌లో పాల్గొన్నారన్న అంశంపై లోక్‌సభ నియమాల సంఘం వారు చేసిన దర్యాప్తు చాలునా ? లేదా ? అన్న విషయంపై నిన్న మధ్యాహ్నం లోక్‌సభలో తీవ్రంగా చర్చ జరిగింది.

స్వతంత్రపార్టీ నాయకులుగా ఎన్.జి. రంగా, జనసంఘ నాయకులు శ్రీ ఏ. బి. వాజ్‌పేయిలతో కొత్త కాంగ్రెసు సభ్యులు, వారికి మద్దతుగా ఎస్. ఎస్. పి., పి. ఎస్. పి, సి. పి. ఐ., డి. ఎం. కే సభ్యులు తీవ్రంగా వాగ్వివాదం జరిపారు.

ఈ విషయంలో ఏదైనా స్పష్టంగా వుండే చర్య తీసుకోవాలి అని ప్రతిపక్ష నాయకులు శ్రీ రామ సుభగ్ సింగ్ కోరారు.

శ్రీ ఎస్. జి. రంగా దీనిపై సభలోని వేర్వేరు పార్టీ బృందాల నాయకులను సంప్రదించి సభాపతి ఒక కమిటీని నియమించి ఆ కమిటీ ద్వారా న్యాయ విచారణ జరిపించాలి అని గట్టిగా కోరారు. నియమాల సంఘంవారు ఈ విషయంలో చేసిన సిఫార్సులు సభవారి ఎదుట వారి నిర్ణయానికై వుంచాలి అని జనసంఘం నాయకులు శ్రీ వాజ్‌పేయీ అన్నారు.

నియమాల సంఘంవారు చేసిన సిఫార్సులు తమకు సంతృప్తి నివ్వలేదు అంటూ శ్రీ శ్రీ వాజ్‌పేయీ మేము ఈ విషయమై వేరే దర్యాప్తు చేయించుతారు అనుకున్నాము. ముమ్మాటికైనా ఈ విషయంలో తగు శ్రద్ధ తీసుకోవాలి అని కోరారు.

కొంతమంది సభ్యులు రెండుసార్లు వోటింగ్‌లో పాల్గొన్నవిషయం ప్రజలలో అపోహలకు దారి తీసింది, దీనిని తొలగించి తీరాలని శ్రీ ప్రకాశవీర్ శాస్త్రి, శ్రీ ఎస్. జి. రంగాలు కోరారు.

ఈ విధంగా రెండుసార్లు వోటు చేయటానికి వెనుక ఏదైనా శక్తి వున్నదా ? అని ప్రతిపక్ష నాయకులు డాక్టర్ రామసుభగ్ సింగ్ కోరారు. సభాపతి శ్రీ జి. యస్. ధిల్లాన్ ఈ రెండు సర్యాయాలు వోటింగ్ జరుగుటం అన్న అంశాన్ని నియమాల సంఘానికి నివేదించటం, వారి సిఫార్సులను సభవారి ఎదుట వుంచటం జరిగింది అని చెప్పారు.

ఒక సభ్యులు శ్రీ రామశేర్‌సింగ్ పొరపాటున తాము రెండుసార్లు వోటు చేశామని సభాపతితో చెప్పగా ఆయనకు ఇటువంటి తప్పిదం జరుగకుండా చూడమని హెచ్చరిక చేయటం జరిగింది అని సభాపతి చెప్పారు. అయితే సభాపతి యిచ్చిన ఈ వివరణ శ్రీ రంగాకు సంతృప్తి నివ్వలేదు.

ఇటువంటి రెండు సార్లు వోటింగ్ చేసిన వారెవరెవరో అందరి పేర్లు తెలియాలి అయిన కోరారు. అంతేకాదు, తప్పిదం అనేది పొరపాటున జరిగిందా, లేదా ఎవరేనా ప్రోత్సాహం ఇస్తే జరిగిందా ? అన్నది కూడా తేలాలి అని స్వతంత్ర పార్టీ నాయకులు పట్టుబట్టారు.

కొత్త కాంగ్రెసు సభ్యుడు రణదీర్‌సింగ్ నాడు సవరణ బిల్లుపై ఎదుగురు సభ్యులు రెండేసిసర్యాయాలు వోటు చేశారని, అందులో నలుగురు సంస్థా కాంగ్రెసుకు చెందిన వారని, తతిమ్మా ఒక్కరే అధికార కాంగ్రెసు సభ్యులని పేర్కొన్నారు.

భారత్ విమాన సిబ్బందికి పాక్‌చే 'విసా'లు తిరస్కృతి

న్యూఢిల్లీ, నవంబర్ 27 : తూర్పు పాక్ తుఫాన్ వరద బాధితులకు సహాయ పరిహారాలు తీసుకొని వెళ్లడానికి నిర్ణయింపబడిన భారతీయ వైమానిక సిబ్బందికి విసాలు మంజూరు చేయటానికి పాకిస్తాన్ నిరాకరించింది.

మూడు రోజుల క్రితం తూర్పు పాకిస్తాన్ అధికారులు భారత్‌కు భారత్‌నుంచి చిట్టగాంగ్‌కు అతి త్వరగా సహాయ పరికరాల రవాణా విమానాల ద్వారా ఏర్పాటు చేయమని విజ్ఞప్తి చేశారు. ఆ విజ్ఞప్తి మేరకు భారతప్రభుత్వం రోజూ నాలుగు విమానాలు కలకత్తా నుంచి తూర్పు పాక్‌కు సహకులతో వెళ్లటానికి ఏర్పాట్లు చేసింది. వైమానిక సిబ్బందికి విసాలు రావటం ఒక్కటే తరువాయి. వాటికై ఎదురు చూస్తున్న భారత వైమానిక సిబ్బందికి పాకిస్తాన్ ప్రభుత్వం తిరస్కారం మాత్రమే అందినట్లు లుక్కడ విన్న వెల్లడయింది. విసాలు మంజూరుచేయలేమని, సహాయ సరఫరాలు విమానాల్లో పంపవలసిన అవసరం ఏమీ లేదని కూడా పాకిస్తాన్ భారత్‌కు తెలియజేసింది.

బివావూర్ నుంచి జెస్సోర్‌పు యీ సహాయ సమ్మలులను రోడ్డు మార్గం గుండా పంపనివికూడా పాక్ ప్రభుత్వం భారత్‌ను కోరింది.

ఆంధ్ర ఆయుర్వేదబోర్డు

విజయవాడ, నవంబర్ 27 : ఆంధ్ర ప్రభుత్వ 1956 సంవత్సరపు ఆయుర్వేద ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ చట్టం క్రింద ప్రభుత్వముచే ఏర్పరచబడిన ఆయుర్వేద బోర్డు సమావేశము యీ నెల 23, 24 తారీఖులలో శ్రీ ధన్వంతరి భవన్ హైదరాబాద్‌లో జరిగినది. ఈ సమావేశములో డా. పై. సూర్యనారాయణరావుగారు అధ్యక్షులుగాను, డా. దూబగుంట రాధాకృష్ణమూర్తి గారు ఉపాధ్యక్షులుగాను ఎన్నికైనారు.

ఉబ్బసంతో బాధపడువారు

తేది 12-12-70 పూర్ణిమనాటి రాత్రి ప్రఖ్యాత హిమాలయ వైద్యులతో సేవించిన ఉబ్బసం, గుండెపడేసం, దగ్గు తగ్గిపోవు

మ. ఇంగ్లీషులో వెంటనే వ్రాయండి.

Sri Mahatma Sidh Baba
Seva Ashram, CHITRAKOT (UP)

శ్రద్ధాంజలి

అనమాల్లి తాలూకా తాళ్లపాలెం గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్‌గారైన శ్రీ బండారు శ్రీరాములుగారు తేది 22-11-70 న ఆదివారంఉదయం గం. 6—00 లకు దివంగతులైనారని తెలియజేయుటకు విచారించుచున్నాము. శ్రీ శ్రీరాములుగారు ఈ గ్రామమునకు, పంచాయితీ ఏర్పడినదగ్గరనుండి, 1970 సంవత్సరం. జూన్ 30 వ తేదివరకు సర్పంచ్‌గాఉంటూ పంచాయితీకి, గ్రామపురోభివృద్ధికి నిస్వార్థముతో చేసిన అపార సేవను శ్లాఘిస్తూ సంతాప సూచకంగా యీ పంచాయితీవారు 2 నిముషములపాటు మౌనము పాటించి, వారి కుటుంబమునకు సానుభూతిని తెలుపుతూ, తీర్మానించడమైనది. మరియూ వీ. శే. శ్రీ శ్రీరాములుగారి ఆత్మకు శాంతి కలుగజేయవలసినదిగా భగవంతుని ప్రార్థించడమైనది.

గ్రామ పంచాయతీ సర్పంచ్
మరియు సభ్యులు
తాళ్లపాలెం. తేది 23—11—70

సంతదళ్‌లో గుర్నాంసింగ్ దళ్ విలీనం

అమృతసర్, నవంబరు 27: గుర్నాంసింగ్ అకాలీ దల్ నిన్న సంత్ అకాలీ దల్‌లో విలీనం చెందుతున్నట్లు ప్రకటించింది.

దీనితో అకాలీ దళలోని మూడు వర్గాలు విలీనం చెంది, సంత్ ఫతేసింగ్ అధ్యక్షతను ఏకైక సంస్థ ఏర్పడింది.

సర్దార్ గ్యాన్‌సింగ్ ధడేవాలా నాయకత్వంలోని ఫెరుమన్ అకాలీ దల్ సంత్ అకాలీదల్‌తో ఇదివరకే విలీనం చెందింది.

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి సర్దార్ గుర్నాంసింగ్, సంత్ ఫతేసింగ్ నిన్న మధ్యాహ్నం ఒక్కడ 20 నిముషాలసేపు సమావేశం జరిపిన అనంతరం గుర్నాంసింగ్ అకాలీదల్, సంత్ అకాలీ దల్‌లో విలీనం చెందినట్లు ప్రకటన వెలువడింది.

శిరోమణి గురుద్వారా ప్రబంధక్ సంఘం సీనియర్ ఉపాధ్యక్షుడు, అకాలీ దల్‌లో సమైక్యతా సాధనకు చర్యలు ప్రారంభించిన వ్యక్తి అయిన సర్దార్ కిర్‌పాల్‌సింగ్ చత్తేరా, రాష్ట్రమంత్రి శ్రీ సరిందర్‌సింగ్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

సమావేశానంతరం సర్దార్ గుర్నాంసింగ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, శిఖ్కుల శ్రేయస్సుకోసం, పంజాబ్ శ్రేయస్సు కోసం, పంజాబ్ పరిపాలనా వ్యవస్థను పటిష్టం చేయడం కోసం బేషరతుగా సమైక్యం కావాలనిమేము నిర్ణయించుకున్నాయి అనిచెప్పారు.

రెండు అకాలీ దళ్‌ల విలీనం పట్ల సంత్ ఫతేసింగ్ హర్షం వ్యక్తం చేశారు.

ఏదో ఒక కారణంవల్ల ఇదివరలో మమ్మల్ని విడిచి వెళ్లిన మా సోదరులు కొందరు తిరిగి అకాలీ దళ్‌లో చేరినందుకు నేను ఆనందిస్తున్నాను. మా అపోహలు తొలగిపోయాయి. మేము ఇప్పుడు తిరిగి సన్నిహితమయ్యాం. శిఖ్కుల సమైక్యతకు పంజాబ్ అభివృద్ధికి ఇది శుభసూచకం.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.00 మ. 1.50. సా. 7.00 ఆంగ్లంలో వార్తలు: ఉ. 7.40 8.15 మ. 1.30. సా. 6.00 రా. 9.00, 10.30.

ఆదివారం, నవంబరు 29

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ:—6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.30 వార్తా గోష్ఠి 7.40 సూక్తిముక్తావళి 7.50 స్తుతిమాల 8.30 చిత్రసీమ 9.00 ఆర్. జానకీదేవి.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 చిత్రసీమ 2.00 చిత్రసీమ 2.15 బాలవినోదం 3.00 దూరపు కొండలు (నాటిక).

సా:—5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమలు 7.15 తెలుగుబాట 7.30 పిరుకోరిన పాటలు 8.00 ప్రసంగం 8.10 ఈమానవుపాట 8.15 స్వర్ణద్వారం (నాటిక) 8.45 సరస్వతి వీణ 9.15 రాగం, తానం, పల్లవి 10.00 విజయవాడ వరకు 10.35 జనగణమన.

కడప:—333.3 మీ
విశాఖపట్నం:—322.6 మీ
సా:—5.55 నుండి రా:—10.35 వరకు.

(317.4 మీ)

ఉ:—6.30 వందేమాతరం 6.45 సుగమ సంగీత్ 7.00 సరస్వతి వీణ 8.00 బచ్చేం కేలియే.

మ:—2.00 చిత్రపటాలు 2.20 సుగమ సంగీత్ 2.55 విరామ సంగీతం.

రా:—7.00 యువభారతి 8.00 సర్దం 8.30 సరస్వతి వీణ 9.00 చిత్రపటాలు 10.30 జనగణమన.

సనివారం

(357.1 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 7.50 సంగీత శిక్షణ 7.30 లయవిన్యాసం 8.30 బొమ్మరిల్లు.

మ:—11.45 చిత్రతరంగిణి 12.30 కార్మికులకార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 సినిమాపాటలు 20.1 వీణ 3.00 నాటిక.

సా:—5.30 నాదస్వరం 5.55 స్థానిక ప్రకటనలు 6.15 బాలచంద్రుడు 6.25 వ్యవసాయదారులకు 6.30 బాలచంద్రుడు 7.15 పంటసీమలు 7.45 యువభారతి 8.15 స్వర ద్వారం (నాటిక) 9.15 రాగం, తానం, పల్లవి 10.00 భక్తిరంజని 10.35 జనగణమన.

కొత్త కాంగ్రెస్ పి. యస్. పి. అగ్రనాయకుల చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 27 : కొత్తకాంగ్రెస్, ప్రజా సోషలిస్టు పార్టీల అగ్రనాయకులు నిన్నటికి సమావేశమై దేశంలోని రాజకీయ పరిస్థితిని గురించి చర్చించారు.

దేశాన్ని ఎదుర్కొంటున్న పెక్కు సమస్యలపై రెండు పార్టీల దృక్పథాలు విధానాలు ఒకే విధంగా వున్నాయని పార్లమెంటులోను అసెంబ్లీలోను, వెలుపల కూడా ఈ రెండు పార్టీలు ఒక దానితో ఒకటి సహకరించి పని చేయవచ్చునని ఈ చర్చలలో ఇరుపార్టీల నాయకులు భావించినట్లు తెలిసింది.

ఈ చర్చలలో ప్రధాని శ్రీమతి గాంధి, కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్ జీవన్‌రాం, ప్రధాన కార్యదర్శి శ్రీ బహుగుణ శ్రీ శంకరదయాల్ శర్మలు పాల్గొన్నారు. పి. ఎస్. పి. తరపున అధ్యక్షుడు శ్రీ ఎస్ జి. గోర్షేశీయు: తులునాథ్‌పాయ్, ఎస్. యస్. ద్వివేదీ, ముల్కా గోవిందరెడ్డి, పి. పి. భాసిన్‌లు పాల్గొన్నారు.

రెండు పార్టీల మధ్య మళ్లీవచ్చే నెలలో సమాలోచనలు జరుగుతాయని భావిస్తున్నారు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 48

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1970 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Ceylon, and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Requests for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1st January, 1964, and to repatriates from Burma and Ceylon who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 28th December, 1970 (11th January, 1971 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Post at S. No. 11 permanent but appointment to be made on temporary basis. Posts at S. Nos. 8, 9, 10, 15, 16, 17 and 21 temporary but likely to become permanent. Posts at S. Nos. 1, 2, 3, 4, 5, 6, 7, 12, 13, 14, 20 and 22 temporary but likely to continue indefinitely. Posts at S. No. 19 temporary but likely to continue on long term basis. Posts at S. No. 18 temporary but likely to continue.

Seven posts at S. No. 20 reserved for Emergency Commissioned Officers/Short Service Commissioned Officers who were commissioned in the Armed Forces after 1.11.1962 and are released/invalided owing to disability attributable to military service/due to be released, if such suitable candidates are available; otherwise to be treated as unreserved. Four posts at S. No. 19 and three posts at S. No. 20 reserved for Scheduled Castes candidates. Two posts at S. No. 19 and one post at S. No. 20 reserved for Scheduled Tribes candidates.

Post at S. No. 6 and one post each at S. Nos. 18 and 21 reserved for Scheduled Castes candidates. Post at S. No. 15 and one post each at S. Nos. 18 and 21 reserved for Scheduled Tribes candidates. Post at S. No. 17 reserved for Scheduled Castes candidates failing which for Scheduled Tribes candidates. Scheduled Castes/Scheduled Tribes candidates need only apply for these posts.

1. One Associate Professor of Obstetrics & Gynaecology, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Specialists' Grade of the Central Health Service (Deputation Post). Pay Rs. 600—40—1000—EB—50—1300 plus non-practising allowance @ 50% of pay subject to a maximum of Rs. 600 per month plus special pay of Rs. 200 per month. Age 45 years and below. Qualifications essential (i) A recognised medical qualification included in the First or Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of educational qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Indian Medical Council Act, 1956. (ii) Post-graduate degree in Obstetrics & Gynaecology e.g. M.D., M.O., D.R.C.O.G., F.R.C.S. or M.S. (Gynaecology) or equivalent. (iii) At least five years' experience as Reader/Assistant Professor in Obstetrics & Gynaecology in a medical college/teaching institution after the requisite post-graduate qualifications.

2. One Associate Professor in Pharmacology, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Specialists' Grade of the Central Health Service (Deputation Post). Pay same as at S. No. 1. Age 45 years and below. Qualifications essential (i) Same as (i) in S. No. 1 above. (ii) Post-graduate degree in Pharmacology e.g., M.D./Ph.D. (Pharmacology), D.Sc./M.Sc. (Pharmacology) or equivalent. (iii) At least five years' experience as Reader/Assistant Professor in Pharmacology in a medical college/teaching institution after the requisite post-graduate degree qualifications.

3. One Assistant Professor of Pathology & Microbiology, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Specialists' Grade of the Central Health Service. Pay Rs. 600—40—1000—EB—50—1300 plus non-practising allowance @ 50% of pay subject to a maximum of Rs. 600 per month plus Rs. 100 per month as special pay. Age 45 years and below. Qualifications essential (i) Same as (i) in S. No. 1 above. (ii) Post-graduate qualifications e.g., M.D. (Path), M.D. (Path & Bact), M.Sc. (Path), M.Sc. (Path & Bact), Ph.D. (Path & Bact), D.Sc. (Path & Bact), M.D. (Microbiology), Ph.D. (Microbiology), M.Sc. (Microbiology) or equivalent. (iii) At least three years' experience as a Lecturer or in an equivalent teaching post in a medical college/teaching institution after the requisite post-graduate qualifications.

4. One Assistant Professor in Social & Preventive Medicine, Specialists' Grade of the Central Health Service (Deputation Post), Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Pay same as at S. No. 3. Age 45 years and below. Qualifications essential (i) Same as (i) in S. No. 1 above. (ii) Post-graduate degree in Public Health e.g., M.D. with Public Health, D.Sc. (Public Health), Dr.P.H. or equivalent. (iii) At least three years' experience as Lecturer in Social and Preventive

చెరకు రైతులకు రు.21 కోట్లు బాకీలు

ఫ్యాక్టరీలపై కఠిన చర్యలు: రాష్ట్రాలకు కేంద్రం సూచించినట్లు మంత్రి షిండే వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 27:

చెరకు ఉత్పత్తిదారులకు ఎక్కువ ఫ్యాక్టరీలవారు సుమారు రు. 21 కోట్లు చెల్లించకుండా ఉండడంపై ప్రభుత్వం ఆందోళన చెందుతున్నదని నేడు లోక్‌సభలో ఉపహార, వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే వెల్లడించారు.

కొత్త కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అర్జున్ అరోరా ప్రశ్నకు శ్రీ షిండే జవాబిస్తూ, తమకు సరుకుచేరిన 146 రోజులలో రైతులకు ఫ్యాక్టరీల వారు డబ్బు చెల్లించవలసి ఉన్నదనీ, ఈ వ్యవధిలోవారు డబ్బు చెల్లించకపోతే, ఈ సొమ్మును భూమిశిస్తు బకాయిలుగా రాబట్టుకోడానికి రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందనీ చెప్పారు. చెరకు ఉత్పత్తిదార్లకు వారి ధరలు త్వరలో చెల్లించేటట్లు చూసేందుకు త్వరలో కఠిన చర్యలు తీసుకోవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం కోరిందని కూడా ఆయన తెలిపారు.

ఫ్యాక్టరీలలో చక్కెర నిల్వలు అధికం కావడంవల్ల చక్కెర పరిశ్రమ ఎదుర్కొంటున్న తీవ్ర పరిస్థితిని గురించి శ్రీ ఎం. కె. మెహతా అడిగిన ప్రశ్నకు శ్రీ షిండే బదులు చెబుతూ అక్టోబరు 1వ తేదీనాటికి చక్కెర ఫ్యాక్టరీలవద్ద సుమారు 2.83 లక్షల టన్నుల చక్కెర నిల్వ ఉన్నదనీ, ప్రభుత్వం ఆందోళన నిల్వలను గురించి పరిశీలిస్తున్నదనీ చెప్పారు. చక్కెర ఫ్యాక్టరీలకు బుణాలు ఇచ్చే విషయాన్ని గురించి రిజర్వు బ్యాంకుతో ప్రభుత్వం సంప్రదిస్తున్నదని కూడా ఆయన తెలిపారు.

చక్కెర ఉత్పత్తి పెరగడంవల్ల, పంచదార ధరలు నిలకడగా లభ్యం అవుతున్నదని శ్రీ షిండే చెప్పారు. 1967–68 లో కిలో రు. 4,5 మధ్యలో ఉన్న చక్కెర ధర, కొంత ఎక్కువ జరుగుతూ ఉన్నప్పటికీ ప్రస్తుతం రు. 1.90 కు తగ్గిపోయిందన్నారు.

చక్కెర ఫ్యాక్టరీలలో ప్రస్తుతం రు. 275 కోట్లు నిలువచేసి 21 లక్షల టన్నుల పంచదార నిల్వ ఉన్నదని శ్రీ మెహతా అన్నారు. చెరకు బాగా ఆలస్యమయిన నిల్వలు 36 లక్షలు ఉన్నాయనీ, వీటి విలువ సుమారు రు. 500 కోట్లు ఉండగలదనీ ఆయన చెప్పారు. ఈ పరిస్థితిలో చక్కెర పరిశ్రమకు ప్రభుత్వం ఆర్థిక సాయం ఏమైనా చేస్తుందా అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ ఆర్. టి. పాండ్యాపాధి డాక్టర్ భాయ్ మహేర్ ప్రశ్నలకు శ్రీ షిండే సమాధానమిస్తూ, గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయశాఖ కావాలని అవలంబించిన విధానాల వల్లనూ, అనుకూల వాతావరణ పరిస్థితి వల్లనూ చక్కెర ఉత్పత్తి అధికమైందన్నారు. చెరకు పండే భూమి గత రెండేళ్లలోనూ 67 లక్షల ఎకరాలకు అధికమైందన్నారు. ఇప్పుడు చక్కెర సుమారు 42.6 లక్షల టన్నుల ఉత్పత్తి అవుతున్నదనీ, పాలిస్తా చక్కెరం పరిశ్రమ కూడా 33 లక్షల టన్నులకు పెరగవచ్చనీ మంత్రి చెప్పారు. వర్తమాన సంవత్సరంలో చక్కెర వినియోగం 37 లక్షల టన్నులకు పెరగవచ్చన్నారు.

వర్తమాన సంవత్సరంలో ఉత్పత్తి అయ్యే సుమారు లక్షల టన్నులకు పైగా చక్కెర వినియోగం కావడమో, ఎగుమతి చేయడమో అవుతుందని ప్రభుత్వం ఆశిస్తున్నదని శ్రీ షిండే చెప్పారు.

పులివెందుల కాలవ పని

ముఖ్యమంత్రి వాగ్దానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 27: పులివెందుల ప్రాంతంలో ఈ సంవత్సరం కూడా వంటలు దెబ్బతిన్నాయనీ, పులివెందుల కాలువ పని సత్వరం చేయాలనీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని శాసనసభ్యుడు శ్రీ పి. జనిరెడ్డి, వరిజ ఎం. ఎల్. ఎ. శ్రీ సి. బాలిరెడ్డి, పులివెందుల సమితి అధ్యక్షుడు శ్రీ డి. రామకృష్ణారెడ్డి, శ్రీయుతులు బి. నరసింహారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, వీరారెడ్డిలు కోరారు.

ఆయకట్టుదారులు మొదటి కిస్తీలో అయిదుటన మూడు వంతులు చెల్లించవలసినదనీ, పని చేయాలనీ ముఖ్యమంత్రి రాయబార వర్గంవారికి హామీ యిచ్చారు.

పరీక్షలో ఉత్తీర్ణతకు కనీస మార్కుల పరిమితి పెంపు

సెకండరీ బోర్డుల అధ్యక్ష, కార్యదర్శుల సిఫార్సు పరిశీలన: అసెంబ్లీలో మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 27: విద్యార్థులు ఏ పరీక్షలోనైనా ఒక అంశంలో ఉత్తీర్ణులు కావడానికి రావలసిన కనీసపు మార్కుల శాతం ఇప్పుడు 35 నుంచి 40కు పెంచాలని, గత జూన్‌లో ఢిల్లీలో జరిగిన భారత సెకండరీ విద్యాబోర్డుల అధ్యక్షు, కార్యదర్శుల మహాసభ సిఫార్సు చేసిందని, రాష్ట్ర సమాచారమంత్రి శ్రీ అక్కిరాజు రామదేవరావు నేడు శాసన సభలో శ్రీయుతులు టి. సత్యనారాయణ, వి. నారాయణస్వామినాయుడు అడిగిన ప్రశ్నలకు విద్యామంత్రి తరపున జవాబిస్తూ చేర్కొన్నారు.

ఈ సిఫార్సులు ప్రతి ఒకటీ యుటీలనే రాష్ట్ర ప్రభుత్వానికి అందిందనీ, ఈ సిఫార్సులను అమలు సమీక్షించి రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసే ముందు మొదట సెకండరీ విద్యాబోర్డు వాటిని పరిశీలించవలసి వున్నదనీ, ఆ తర్వాత విశ్వవిద్యాలయాల అభిప్రాయం తెలుసుకోవలసి వున్నదనీ ఆయన వివరించారు. ఈ విషయాన్ని సెకండరీ విద్యా బోర్డు తదుపరి సమావేశంలో ప్రతిపాదించడానికి చర్య గైకొనబడిందనీ, ఆయన తెలిపారు.

అమ్మకంపన్ను కేసులు:

ఆర్థికమంత్రి వివరణ

1968–69లో అమ్మకంపన్ను మదింపునకు సంబంధించి 2741 కేసులు అపరిష్కృతంగా వున్నవనీ, 1969–70లో 6461 కేసులు అపరిష్కృతంగా వున్నవనీ ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి చెప్పారు.

1968–69లో ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాలపన్నుక్రింద 1,91,47,490 రూపాయల బకాయి వున్నదనీ, 1969–70లో 2,46,11,340 రూపాయలు బకాయి వున్నదనీ, కేంద్ర అమ్మకంపన్ను చట్టం క్రింద యీ రెండు సంవత్సరాలలో సరుసగా 35,66,014 రూపాయలు, 43,29,044 రూపాయలు బకాయి వున్నదనీ, ఆయన వివరించారు.

దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ రామలింగరాజు, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ప్రశ్నకు జవాబిస్తూ, ఆంధ్రప్రదేశ్ హిందూ దేవాదాయ, ధర్మాదాయ చట్టంక్రింద హిందూ ధర్మప్రతిష్ఠానసంస్థ సంస్థ నెలకొల్పాలని 1960లో తిరుమల-తిరుపతి దేవస్థానం ధర్మకర్తల బోర్డు నిర్ణయించిందనీ తెలియజేశారు. అవసర చర్యలు గైకొనబడిన వెంటనే ఈ సంస్థ ఏర్పడగలదని భావించబడుతున్నదనీ ఆయన తెలిపారు.

హిందూ వివాహాల చట్ట సవరణ బిలు

శాసన సభలో అసంపూర్తిగా చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 27: శ్రీ పవిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించిన అనధికారబిల్లు 1970 ఆంధ్రప్రదేశ్ హిందూ వివాహాల (సవరణ) బిల్లుపై నేడు రాష్ట్ర శాసన సభలో అసంపూర్తిగా చర్చ జరిగింది. ఈ బిల్లు ప్రవేశపెట్టడానికి అనుమతి యివ్వబడింది.

సమాజంలో జరుగుతూ వచ్చిన దానికి చట్టసంబంధమైన గుర్తింపు యివ్వడానికి ఈ బిల్లు ఉద్దేశించబడిందిలని శ్రీ పవిలాల అన్నారు. స్త్రీపురుషులు భార్యాభర్తలుగా జీవించడానికి అంగీకరించడమే వివాహంలో ప్రధానాంశమనీ, మిగతా కార్యక్రమానికి అంత ప్రాముఖ్యం లేదనీ, సమాజం గుర్తించివున్నందున హిందూ వివాహ ఆచారాలకు శాస్త్రబద్ధంగా కట్టుబడని వివాహాలు, పూలదండల మార్పిడితోనే, మిగతారకాలు జరిగే వివాహాలు కూడా సమాజంలో జరుగుతూనేవున్నవనీ శ్రీ పవిలాల చెప్పారు.

అలాంటి వివాహాలను సమాజం గుర్తిస్తున్నప్పుడు వాటికి చట్టబద్ధమైన గుర్తింపు యివ్వకుండా వీడడానికి వీలుపడేదని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి వివాహాలు శాస్త్రరీత్యా గుర్తించబడాలే, ఆ దంపతులకు జనించిన పిల్లలకు వారి తల్లిదండ్రుల తదనంతరం కొన్ని చిక్కులు, సుబ్బంగా ఆస్తిపాక్కు సంబంధమైన చిక్కులు ఉత్పన్నమవుతాయనీ శ్రీ పవిలాల వివరించారు.

తమిళనాడు శాసనసభ యిలాంటి శాసనం చేసిందనీ, శ్రీ పవిలాల తెలిపారు. ఈ అంశం ఉమ్మడి జాబితాలో నిలిచి, అందువల్ల ఈ శాసనం చేసే అధికారం శాసన సభకు కలదని చెబుతూ ఉమ్మడి జాబితాలోని అంశంగా పుట్టిన పెళ్లి (శాసనటీ కమిషన్ బిల్లు యిప్పుడు సెలక్టు కమిటీలో పున్నదని ఆయన ఉదహరించారు.

సభాపతి పదవికి ఎన్నికపై పత్రికల సమాలోచనలు

డిసెంబరు మొదటి తేదీకి వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 27: ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి ఎన్నికకు అభ్యర్థి ఎవరనే ప్రశ్న ఈనెల 30 నుంచి డిసెంబరు తొలి వారం వరకు వాయిదా పడింది. ఈ విషయాన్ని పత్రికలు సమాలోచించడానికి వీలుగా ఈ వాయిదా వేయడం జరిగిందని తెలుస్తున్నది.

ఈ సమావేశానికి పబ్లిక్, రిపబ్లికన్ పార్టీ, పి. డి. పి. నాయకులు హాజరు కాకపోవడం గమనార్హం. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తదితర సభాపతిగా అభ్యర్థులు అయితే వారిని అర్థించడమే కాకుండా, ప్రతిపక్షములవారి సహకారం కూడా ఆయన సంపాదిస్తున్నట్టు తెలుస్తున్నది. ఇంకా కొందరు ప్రతిపక్ష నాయకులను ఆయన ఈ లోపల కలిసినట్టు, కాంగ్రెస్ పక్ష సభ్యులను కూడా ఈనెల 30 న తేదీన సంప్రదిస్తారని తెలుస్తున్నది.

రెండుసార్లు సభాపతిగా పక్షగీయంగా ఎన్నికయి ఆ పదవిని సమర్థవంతంగా నిర్వహించిన శ్రీ నూకల రామచంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశమైన ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుల సమావేశం ఏకగ్రీవంగా సభాపతి పదవికి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పేరు ప్రతిపాదించడం జరిగిందనీ, ఆ తీర్మానం ఆమోదించడానికి వీలుగా ఈ సమావేశం వాయిదా వేయడం జరిగిందనీ తెలుస్తున్నది. ఈ సమావేశానికి ఆధ్యక్షత వహించిన శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ వి. సుబ్బారెడ్డి ఏ పక్షానికీ చెందకుండా స్వతంత్రులుగా ఉన్నారనీ, కాంగ్రెస్ పక్షం తరఫున వారిద్దరిలో ఎవరు అభ్యర్థులుగా నిలబడినా తమకు అభ్యంతరం లేదనీ తమకు కావలసిన అభ్యర్థి ఎవరో తమకు తెలియదనీ, ఆ విషయం తెలుసుకోవడానికి పార్టీ సభ్యులందరి అభిప్రాయాలు తెలుసుకోవలసి వున్నదనీ కాంగ్రెస్ పక్షనాయకుడు శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి, పార్టీ సభ్యులు ఆ విధంగా తమ అభిప్రాయాలు తెలియజేయడానికి వీలుగా ఈ సమావేశం వాయిదా వేయడం జరిగిందనీ, ఆయన తెలిపారు.

సోమవారం సాయంత్రం ఆరు గంటలకు కాంగ్రెస్ పక్ష సభ్యులు సమావేశమై సభాపతి పదవికి అభ్యర్థి ఎవరనే ప్రశ్నపై చర్చించి, ఆ విషయాన్ని తేల్చుకోవడానికి కొంతసేపు సమాలోచనలు జరిగాక సమావేశం డిసెంబరు మొదటితేదీ సాయంత్రం నాలుగు గంటలకు వాయిదా పడిం

గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం. కార్తీక బ. అమావాస్య

1970 నం. నవంబరు 28 శనివారం శని : అమావాస్య : రా. 2.44, విశాఖ : ఉ. 9.43, వర్జ్యం : మ. 1.42 మొదల 3.18 వరకు.

1970 నం. నవంబరు 29 ఆదివారం ఆది : శుద్ధ పాడ్యమి: రా. 1.43, అనూరాధ: ఉ. 9.40, వర్జ్యం: మ. 3.09 మొదల 4.43 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నది సేయకునికి
నరయణము పరమ ధర్మ నధములు కిన్లన్
(మహాభారతము)

శ్రీ సాధారణనామ సం. కార్తీక బ. అమావాస్య

శనివారం

సోమశిల ప్రాజెక్టు: పులివెందుల కాల్వ

—:o:—

సోమశిల ప్రాజెక్టు, పులివెందుల కాల్వ నిర్మాణం వ్యవహారాలు ఇప్పటికీ కావు. దాదాపు రాష్ట్రం ఏర్పడక ముందు నుంచీ ఉన్నాయి. కొన్ని తిరాలుగా వీటి కోసం ఆందోళన సాగుతోంది. వీనిలో పులివెందుల కాల్వ పథకం గండికోట ప్రాజెక్టులో భాగంగా ఉంది ఆ తరువాత గండికోట ప్రాజెక్టును మైలవరం ప్రాజెక్టు అన్నారు. ఇదీ సోమశిల ప్రాజెక్టు నాలుగవ ప్రణాళికలో చేర్చబడి, పనులు జరిగిపోవాలని ప్రభుత్వం ఆశిస్తున్నదని ప్రజలు కోరుకుంటున్నారు.

అయితే ఈ కార్యక్రమాలను చేబట్టడం ఎందుకో ఆలస్యం అవుతున్నది. పులివెందుల కాల్వ విషయంలో అభివృద్ధి పన్ను కొంత అడ్డం తగులుతున్నట్లు ఉంది అయితే దాన్ని మొదటి వాయిదాలో ఐదింట మూడవ వంతును చెల్లించగానే పని ప్రారంభం కాగలదని కడప జిల్లా నాయకులకు ముఖ్యమంత్రి చెప్పినట్లు చెప్పబడుతున్నది.

గత రెండు ఏండ్లుగా ఈ కాలువను గురించి బడ్జెట్‌లో ఏర్పాటు అలాగే ఉంటున్నదని అడ్వాన్సు అభివృద్ధి పన్ను చెల్లించండి పని ప్రారంభం కావడానికి వీలు ఏర్పడి లేదని గూడా ముఖ్యమంత్రి అన్నట్లు తెలుస్తున్నది.

ఈ విషయం కడపజిల్లా నాయకులేగాక, ప్రభుత్వం గూడా ఆలోచించవలసినది. ముఖ్యంగా రైతులకు ఏమి ఇబ్బందులు ఉండి, ఆ పన్ను చెల్లించడం జరగ లేదో చూడవలసినది. అభివృద్ధి పన్ను చెల్లించనందుకు పని ప్రారంభం కావడానికి వీలు ఏర్పడి లేదని గూడా ముఖ్యమంత్రి అన్నట్లు తెలుస్తున్నది.

ఈ విషయం కడపజిల్లా నాయకులేగాక, ప్రభుత్వం గూడా ఆలోచించవలసినది. ముఖ్యంగా రైతులకు ఏమి ఇబ్బందులు ఉండి, ఆ పన్ను చెల్లించడం జరగ లేదో చూడవలసినది. అభివృద్ధి పన్ను చెల్లించనందుకు పని ప్రారంభం కావడానికి వీలు ఏర్పడి లేదని గూడా ముఖ్యమంత్రి అన్నట్లు తెలుస్తున్నది.

ఈ సోమశిల ప్రాజెక్టు ఉన్నదంటే, ఆ ప్రాజెక్టు నిర్మాణం వెంటనే ప్రారంభం కావాలని నెల్లూరుజిల్లా ప్రజలంతా కోరుకుంటున్నారు. ఇందునిమిత్తం ప్రధానమంత్రి దగ్గరకు రాయబారం పోవడానికి గూడా వారు సంకల్పించారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు ఆలస్యం అయిపోయింది. నెల్లూరుజిల్లాలో మెట్ట తాలూకాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు నియోగపడుతుంది. నది పగువను ఉన్న జిల్లాలకు గూడా ఉపయోగం కలిగేవిధంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగవలసి ఉంటుంది.

ఇప్పటి, అనగా ఈ సోమశిల ప్రాజెక్టు వ్యవహారంలో గూడా అభివృద్ధిపన్నుల సమస్య ఉన్నట్లు ఉంది. కొంతకాలం క్రిందట సోమశిల ప్రాజెక్టు రైతుల మహాసభ జరిగినప్పుడు, రైతులు ఎకరాకు మూడువందల రూపాయల చొప్పున అటువంటి పన్నును కట్టగలమని వాగ్దానం చేసి ఉన్నారు. ఈ అభివృద్ధి పన్నును వాయిదాల ప్రకారం వసూలు చేయవచ్చు పనులు ప్రారంభము చేయవచ్చు.

కాని ఏ కారణం చేతనో ఈ సోమశిల ప్రాజెక్టుపనిగూడా ఆలస్యం అవుతున్నది. ఇటువంటి ప్రాజెక్టు ఆలస్యంకావడం ఒకవిధంగా రాష్ట్ర క్షేమానికి మంచిదికాదు. ఒక ప్రాజెక్టును తలపెట్టినప్పుడు దానిని గురించిన పనులు చకచకా జరిగి పోయేటు చూచుకోవలసినదంతా ప్రజలలో అభివృద్ధి కిలాపాన్ని గురించి అసంతృప్తులు ప్రారంభం అవుతాయి. అది అభివృద్ధి వాతావరణానికి బంజకంగా పని చేస్తుంది.

నెల్లూరు జిల్లాలో నేమి, కడపజిల్లాలో నేమి, ఇంకా ఇతర రాయలసీమ జిల్లాలలో నేమి జరగవలసిన పనులు చాలా ఉన్నాయి. అదేవిధంగా రాష్ట్రంలో వెనుకబడిఉన్న ప్రాంతాలలో గూడా పనులు జరగవలసి ఉన్నాయి. ఈ పనులన్నీ ఒక్కసారిగా జరగమంటే జరవు. కాని అభివృద్ధి పనులు ప్రణాళికా పద్ధతిని ప్రారంభం చేసి మూడు,ఐదు సంవత్సరాల ప్రణాళికలు జరిగిపోయినా, ఈ వెనుకబడి ఉన్న ప్రాంతాల పట్ల ప్రాధాన్యతకలు తగ్గిపోవలసిన అవసరం ఉంది. ఇప్పుడు దేశంలో నేమి, రాష్ట్రంలో నేమి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయం శ్రద్ధ వహించబడుతున్నది గనుక, ఈ వెనుకబడి ఉన్న ప్రాంతాల అభివృద్ధి విషయంలో సువ్యవస్థగా పథకాలు వేసుకొని, వానిని కాలపరిమితి పద్ధతిని అమలుపరచడానికి పూనుకొంటే, ప్రజలకు ఆ అభివృద్ధి దూరంగా ఉండక, దగ్గరకు వస్తుంది.

ప్రపంచ ఆంధ్ర మహాసభ నిర్వహణకు అసెంబీలో విజ్ఞప్తి

ఖర్చునుగురించి ముఖ్యమంత్రి సందేహం: అన్ని విషయాలు పరిశీలించాలని సూచన

(ఆంధ్రపత్రిక విలేఖరి) హైదరాబాద్, నవంబరు 27

మద్రాసులో తమిళులు జరుపుకున్న ప్రపంచ తమిళ మహాసభవలెనే, ప్రపంచ ఆంధ్ర మహాసభను జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరగా చర్యలు గైకొనాలని నేడు శాసనసభలో పలువురు సభ్యులు కోరారు.

ప్రశ్నోత్తరాలసమయంలో శ్రీ మారగడ్డ వీరంజనరావు (జనకాంగ్రెసు) అడిగిన ప్రశ్నను పురస్కరించుకుని ఈ ప్రస్తావన వచ్చినప్పుడు తమిళ మహాసభ జరిగిన అనంతరం ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో వున్న తమిళులకు కేంద్ర ప్రభుత్వం కొన్ని కార్యాలు కల్పించడం జరుగుతున్నదని, ఆ విధంగానే ప్రపంచ ఆంధ్ర మహాసభ జరిపితే, వివిధ దేశాలలో వున్న లక్షలాది తెలుగు ప్రజలకు కూడా కొన్ని వసతులు కల్పించే అవకాశం ఏర్పడుతుందని, కనీ దురదృష్ట వశాత్తు రాష్ట్ర ప్రభుత్వం ఇతర ప్రాంతాల తెలుగు ప్రజలను గురించి పట్టించుకోని వైఖరిని ప్రదర్శిస్తున్నదని సభ్యులు అన్నారు.

విద్యాశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తరపున సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి శ్రీ అక్కిరాజు రామచేరావు జవాబిస్తూ, ఇతర దేశాలలో వున్న తెలుగువారిని గురించి సమాచారం సేకరించే ప్రయత్నం జరుగుతున్నదని అన్నారు. ప్రపంచఆంధ్ర మహాసభ తేలికగాజరిగే పని కాదనీ, అందుకు జరగవలసిన ప్రాథమిక తతంగం చాలా వున్నదని, అయిన పేర్కొన్నారు.

72 ఎన్నికలకు ముందుగా ఈ సభ జరిపితే దాని ప్రభావంవలన రాష్ట్రంలో తెలంగాణా వేర్పాటు వాదం నిమ్మరించబడుతుందనే ఆశ తమకు వున్నదని, శ్రీ నిరంజనరావు అన్నారు. ఇందుకు కాల నిర్ణయంచేయడం కష్టమని మంత్రి చెప్పారు. విదేశాలలో వున్న తెలుగువారిని గురించి సమాచారం సేకరించి, వారితో సంబంధాలు ఏర్పరుచుటనే కార్యక్రమం కోసం ప్రభుత్వంలో ఒక శాఖను ఏర్పాటు చేయాలని శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (ఇం) సూచించారు.

గత మే 25 వ తేదీన విద్యామంత్రి కార్యాలయంలో కొందరు శాసన సభ్యులు మంత్రిని కలుసుకుని, ప్రపంచ ఆంధ్ర మహాసభ జరపడానికి ఒక సన్నాహక సంఘాన్ని నియమించాలని, ప్రభుత్వం తగిన సహాయం చేయాలని కోరారని, శ్రీ రామదేవరావు చెప్పారు. ఆ తర్వాత ఏ కార్యక్రమం జరగలేదని ఆయన ఒక ఉప ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

మంత్రి సమాధానాలకు సంతృప్తి చెందని సభ్యులు మళ్లీ మళ్లీ ప్రశ్నిస్తుండగా, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జోక్యం చేసుకుని, ఈ మహాసభ జరుపుకోవడం చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని, తమిళులు దాదాపు రెండుకోట్ల రూపాయల వ్యయంతో తమిళ మహాసభ జరుపుకున్నట్లు పత్రికల్లో చూస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఇంత ఖర్చు భరించగల స్థితిలో వున్నదా అనే విషయం కూడా ఆలోచించాలని అన్నారు. ఇందుకు అయ్యే ఖర్చుకోసం శాసన సభ ఎంత డబ్బు మంజూరు చేస్తుంది అనే విషయంపై కూడా ఈ వ్యవహారం ఆధారపడి వుంటుందని ఆయన చెప్పారు. ప్రభుత్వంఅన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నదని, సభ్యులు కూడా ఇందు గురించి విద్యామంత్రితోను, ఇతరులతోను క్షుణ్ణంగా చర్చించి ఒక నిర్ణయానికి రావాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

—:o:—

రాష్ట్రరేట్ పేయర్ల మహాసభ

వచ్చేనెల 12, 13 తేదీలలో నెల్లూరులో ఏర్పాటు

నెల్లూరు, నవంబరు 27 : వచ్చే డిసెంబరు 12, 13 తేదీలలో నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ రేట్‌పేయర్ల ప్రత్యేక మహాసభ జరుపు సందర్భంలో స్థానిక రేట్ పేయర్ల సంఘాధ్యక్షులు శ్రీ గుర్రం వెంకట సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను పుర ప్రముఖుల సమావేశం మొన్న సాయంత్రం జరిగినది. తొలుత రాష్ట్ర రేట్ పేయర్ల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లెల శ్రీరామమూర్తి, 1965 మునిసిపల్ చట్టములోని ఆస్తి పన్నుల విధానమును — పన్నుల రివిజను పేర జరుగుతున్న అన్యాయములను వివరించి—రివిజను కార్యక్రమం రాష్ట్రమంతటా ఆపుదలకూ, మున్సిపల్ చట్ట సవరణకు ప్రత్యేక మహాసభ అవసరం అని చెప్పారు.

స్థానిక శాసన సభ్యులు శ్రీ ఎ. మాధవరావు మహాసభ ద్వారా ప్రజాందోళన ప్రభుత్వానికి తెలియపరచవలెనన్నారు.

ఆప్యాన సంఘమునకు యీ క్రింది వారు ఎన్నుకోబడినారు.

అధ్యక్షులు శ్రీ గుర్రం వెంకట సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు : శ్రీ అన్నదాతామాధవరావు, శ్రీ యడ్లపల్లి వెంకటేశ్వర్లు, శ్రీ నాతా వెంకట శేషయ్య, శ్రీ మండి విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి : శ్రీ చింతా శ్రీరామమూర్తి, కోశాధికారి : శ్రీ నర్వేపల్లి మల్లికార్జునశర్మ.

మహాసభను మాజీ గవర్నరు శ్రీ మాన్ మాడభూషి అనంత శయనం అయ్యంగారు ప్రారంభించెదరు. శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావుగారు అధ్యక్షత వహించెదరు.

—:o:—

భారత్ నేపాల్ వాణిజ్య చర్చలు

ఒప్పందంలేకుండానే పూర్తి

న్యూఢిల్లీ, నవంబర్ 24 : భారత—నేపాల్ దేశాల మధ్య వాణిజ్యం, రవాణా విషయాలపై జరుగుతున్న చర్చలు, మాతన ఒప్పందం కుదరకుండానే నేడు ముగిశాయి.

మళ్లీ డిశంబరు మాసంలోగాని, జనవరి మాసంలోగాని చర్చలు జరుగుతాయని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

మంచినీటి పథకాలు: మంత్రి వివరణ

(1 వ పేజీ తరువాయి)

ఉప ముఖ్యమంత్రి శ్రీ నరసింగరావు చెప్పారు.

ప్రయివేట్ సంస్థలకు వ్యవస్థాపన అడ్డెకు ప్రభుత్వ భవనాలను కేటాయించి, ప్రభుత్వ కార్యాలయాలను పెద్దు అద్దెలపై ప్రయివేటు భవనాలలో ప్రభుత్వం నడుపుతున్నదనీ, అర్థరహితము, హాస్యాస్పదము అయిన యీ విధానాన్ని ప్రభుత్వం వెంటనే విడనాడాలని డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (సం. కా) శ్రీ జి. శివయ్య (మి.క) ప్రశ్నోత్తరాల సమయంలో విమర్శించగా, ఉప ముఖ్యమంత్రి పై విషయం వివరించారు.

శ్రీ రావిపాటి మహానంద (జ.సం) వేసిన ప్రధాన ప్రశ్నకు జవాబిస్తూ, నగరంలో రెడ్‌హిల్స్‌లో భారత సంఘ సేవా సంస్థవారికి ప్రభుత్వ భవనాన్ని, 1966లో పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ ప్రభుత్వ భవనాలను నామమాత్రపు అద్దెకు ప్రయివేట్ సంస్థలకు కవులకు ఈయవద్దని సిఫార్సు చేయకముందే కేటాయించడం జరిగిందని శ్రీ నరసింగరావు అన్నారు. ఈ సంస్థ నగరంలో ఇబ్బంది పడే పలువురు స్త్రీలకు బ్రతుకు తెరువును చూపే సంఘమేనని చేస్తున్నకారణంగా ప్రభుత్వం తనభవనాన్ని యీ సంస్థకుకేటాయించడం జరిగిందని ఉపముఖ్యమంత్రి ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించారు.

డిశంబర్ 4 న బీహార్‌లో ఫ్రంట్‌కు కొత్తనాయకునిఎన్నిక

—మినిఫ్రంట్ నిర్ణయం

పాట్నా, నవంబరు 27 : డిశంబర్ 4 న ఫ్రంట్‌కు కొత్త నాయకుని ఎన్నుకోవాలని బీహార్‌లోని ఐదు పార్టీల మినిఫ్రంట్ నిన్న నిశ్చయించింది. మినిఫ్రంట్‌లో బి. కె. డి. జార్‌ఖండ్, సోల్ జార్కండ్, పోటీ పి.ఎస్.పి, శోషిత్‌దల్‌ఉన్నాయి. ఈ సమావేశంలోపాల్గొన్న అఖిలభారత బి.కె.డి.కార్యదర్శి శ్రీఎస్.కె.సిన్హా పి. టి ఐ. విలేఖరితో మాట్లాడుతూ డిశంబర్ 4 న ఫ్రంట్ తన భవిష్యత్ కార్యక్రమాన్ని కూడా రూపొందించగలదన్నారు. ఫ్రంట్ ప్రతినిధులందరిలోపాటు ప్రత్యేక ఆహ్వానితుడుగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ లోహియా న్ శాస్త్రి యీ సమావేశంలో పాల్గొన్నారన్నారు.

మినిఫ్రంట్ వ్యతిరేక సంఘటన ఏర్పాటు

ఐది ఇలా ఉండగా శాసనసభ్యుడు శ్రీ ఎస్. ఎం. కఫర్ ఆలీ (ఇండి) నిన్న రాత్రి ఒక ప్రకటనచేస్తూ, బి.కె.డి. మంచి విడిపోయిన కొందరు శాసన సభ్యులు ఇతర పార్టీల సభ్యులు కొందరు మినిఫ్రంట్ వ్యతిరేక సంఘటనను ఏర్పాటు చేయాలని నిశ్చయించినట్లు చెప్పారు. ఈ సంఘటనకు వివిధ పార్టీలకు చెందిన సుమారు నలభై మంది శాసనసభ్యులు మద్దతు ఇవ్వగలమని హామీ ఇచ్చారనికూడా ఆయన తెలిపారు.

మెట్టు, మాగాణి గరిష్ఠ రేటు

(1 వ పేజీ తరువాయి)

భూకామందుగాని, ఆయన ప్రతినిధి గాని హాజరు కావడానికిగాని కవులుదారు విధిగా ఏడు రోజుల నోటీసు యివ్వాలని నిబంధన పెట్టాలని వారు సూచించారు.

1956 ఆంధ్రకవులుదారీచట్టం కవులుకు సంబంధించిన యితర విషయాలను పరిశీలించకుండా గరిష్ఠ కవులు, కవులు కాలపరిమితి మాత్రం నిర్ణయించిందనీ, శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (మార్క్సిస్టు) తమ అసమ్మతి పత్రంలో పేర్కొన్నారు. దురదృష్ట వశాత్తు ప్రస్తుత బిల్లు కూడా పై రెండు అంశాలకే పరిమితమైనదని ఆయనఅన్నారు.

కవులులు సమస్యలు సంబంధించిన అన్ని అంశాలతో సమగ్రమైన బిల్లును రూపొందించవలసిందిగా శాసనసభ్యులలో సెలక్టుకమిటీకి తిరిగి ఆదేశించాలనీ ఆయన కోరారు.

ప్రస్తుత చట్ట ప్రకారం కవులుదారు తన కవులును బుజాపు చేసుకునే అవకాశం లేదని ఆయన అన్నారు. రికార్డులనేవి ఉండవని, వాటిని తయారు చేసే ప్రయత్నం కూడా జరగదని ఆయన చెప్పారు. అందువల్ల కవులుదారీ శాసనం చేసే ముందు పాక్కుల రికార్డు తయారు చేయాలని, కవులుదార్లు అందరి పేర్లును నమోదు చేయాలని ఆయన కోరారు. కవులు గరిష్ఠ పరిమితిని పెంచటం వల్ల ఆయన వ్యతిరేకత వ్యక్తం చేశారు. దేవాదాయ, ధర్మాదాయ సంస్థల భూములకు సంబంధించిన సిఫార్సు అత్యంత అభివృద్ధి నిరోధకమైనదని, ఆయన అన్నారు. 1956 శాసనం కూడా దేవాదాయ భూములకు వర్తిస్తుందని, యిప్పుడీ మెజారిటీ నిచ్చిన కవులు, కవులు కాలపరిమితి నిర్ణయ నిబంధనల నుంచి దేవాలయ భూములను మినహాయించాలనీ, సిఫార్సు చేస్తున్నదని ఆయన విమర్శించారు.

కవులు కాలం ఎంత సుదీర్ఘమైనా,దానితో నిమిత్తం లేకుండా, కవులు కాలం ముగియగానే భూమిని స్వాధీన పర్చుకోడానికి భూకామందులకు తిరుగులేని హక్కు యివ్వబడిందని ఆయన అన్నారు. అలా భూమి స్వాధీన పర్చుకోబడినప్పుడు కవులుదారుకు ఎలాంటి రక్షణ సమకూర్చబడలేదన్నారు. స్వంత వ్యవసాయానికి సంబంధించిన నిర్వచనంలో చాలా లోటు ఉన్నదని, భూకామందు పరాయి చోట ఉండి వ్యవసాయం చేయించడానికి అది ఆస్కారం మిస్తుందని ఆయన అన్నారు.

మెజారిటీ నివేదిక సారాంశం భూసంస్కరణలకు విరుద్ధంగా వున్నదని ఆయన చెప్పారు.

శ్రీ కె. గోవిందరావు (సి. పి. ఐ.) తన అసమ్మతి పత్రంలో, ఈ బిల్లు కనీసం ఔలుదారి సమస్యను కూడా ప్రస్తావించలేదని, మిమూరు 80 శాతం మంది కవులుదారులు ఎలాంటి రక్షణ లేకుండా కొనసాగవలసి వుంటుందని తెలియజేశారు.

ఈబిల్లులోనుంచి దేవాలయాల భూములను మినహాయించడం న్యాయసమ్మతం కాదని కూడా ఆయన అన్నారు.

దేవుడు ఈ మాన్యాలను పునరుద్ధరించే ప్రశ్నలేదు కాబట్టి దేవాలయ భూముల వులుదారీ విధానానికి రక్షణ కలిగించడం అవసరమనీ, కాని ఈ బిల్లులో దీనికి సంబంధించిన అంశ మేదీలేదని శ్రీ గోవిందరావు పేర్కొన్నారు.

ఈ బిల్లులో కవులుదారుల సాక్కుల విస్తరణ పేరుతో అసలు చట్టంలోగల కొన్ని హక్కులను రద్దుచేసే లేదా పరిమితంచేసే అంశాలే వున్నవన్నారు.

శ్రీ జాపూడియజ్ఞనారాయణ (జనసంఘం) తన అసమ్మతి పత్రంలో ఈ బిల్లు అభివృద్ధిని నిరోధకమైనదిగా వున్నదని, దీన్ని అభ్యుదయకర శాసనంగా అభివర్ణించడం పొరపాటని పేర్కొన్నారు.

బేదఖల్ చేయబడుతున్న కవులుదార్లకు సంబంధించిన అంశాలేవీ దీనిలో లేకపోవడం వల్ల ఆయన అసమ్మతి తెలిపారు.

— —:o:—

భారత విదేశాంగ శాఖ అదనపు కార్యదర్శి మృతి

న్యూఢిల్లీ, నవంబరు 27: భారతప్రభుత విదేశాంగ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శిగాఉన్న డా. కె. కృష్ణారావు ఈ ఉదయం గుండెపోటువల్ల మరణించారు. ఈయన వయస్సు 48 సంవత్సరాలు.

డా. కృష్ణారావు అంతర్జాతీయ న్యాయశాస్త్రంలో గొప్ప పరిజ్ఞానం కలవారు.

డా. రావు మరణవార్త తెలియగానే విదేశాంగ మంత్రిత్వశాఖ అధికారులు అనేకులు, బంధువులు, వెల్లింగ్టన్ ఆస్పత్రికి వెళ్లారు.

డా. రావు స్వస్థలం కృష్ణాజిల్లా మచిలీపట్నం. తన జీవిత కాలంలో ఆయన అనేక అంతర్జాతీయ పదవులను నిర్వహించారు. అంతర్జాతీయ న్యాయశాస్త్రంలో గొప్ప పాండిత్యాన్ని చూపించినందుకు న్యూయార్క్ విశ్వవిద్యాలయంచే పొందర్‌డే సర్టిఫికేట్ పొందారు.

"భూగర్భస్థ అణు పేలుడు"పై భారత్ వైఖరి: ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 27 : శాంతియుత ప్రయోజనాల కోసం అణుశక్తిని పెంపొందించాలన్న భారతప్రభుత్వ అణు కార్యక్రమంలో భూగర్భస్థ అణుపేలుడు పరీక్షలు చేయటం కూడా ఒక భాగమేనని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న రాజ్యసభలో పేర్కొన్నారు.

శాంతియుత ప్రయోజనాలకై అణుశక్తి అభివృద్ధి కార్యక్రమాలలో అణు పాటవాన్ని భూమి లోపల పేలుడు ప్రయోగాల ద్వారా పరీక్షించటం కూడా ఒక భాగమేనా అని శ్రీ ఎస్. బి. గోరే ప్రశ్నించారు.

శ్రీమతి గాంధి పై విధంగా జవాబు యిచ్చారు. అయితే భూగర్భస్థ అణుపాటవ పరీక్షణ ప్రక్రియ ఇంకా అగ్రస్థాయి దేశాలలోనే ప్రయోగ దశలో ఉన్నది. భారతదేశంకూడా యీ రంగంలో తన విజ్ఞానాన్ని ఎక్కువ చేసుకోవాలనుకొంటున్నది అని శ్రీమతి గాంధి అన్నారు.

వ్యవసాయ ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అణుశక్తి విషయంలో అవలంబించిన వైఖరిని శ్రీమతి గాంధి మార్చివేశారన్న శ్రీ భాయిమహావీర్ ఆరోపణను ప్రధాన మంత్రి తిరస్కరించారు. శ్రీ శాస్త్రి విధానాన్ని నేను మార్చలేదు. దేశంయొక్కభద్రతను దృష్టిలో ఉంచుకుని దేశ అణుశక్తి విధానం ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పరిశీలింపబడుతుంది అని ఆమె జవాబు చెప్పారు.

స్విస్ బ్యాంకులలో ధర్మతేజకు నిధులు

లండన్ కోర్టు విచారణలో వెల్లడి: డబ్బు మార్పిడిలో అనేక అవక తవకలు

లండన్, నవంబర్ 27 :

జయంతి సౌకాన్సంస్థ అధ్యక్షుడుగావున్న కాలంలో స్విట్జర్లాండ్‌లోని బ్యాంకులలో తనకు అనేక ఎక్కౌంట్లు కలవని ధర్మతేజ ఇక్కడి కోర్టు విచారణలో తెలియజేశారు.

ధర్మతేజ హెచ్చు మొత్తాలలో డబ్బు దుర్వినియోగం చేశారని నేరం ఆరోపించబడింది. ఈయనను భారత్‌కు తరలించాలని భారత ప్రభుత్వం కోరుతున్నది.

లండన్‌లోని చీఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో ఎప్పుడు విచారణ జరుగుతున్నది. ప్రాసిక్యూషన్ తరపున న్యాయవాది లూయిస్ బ్లాస్ కూపర్ మొన్నధర్మతేజను క్రాసుపరీక్షచేశారు.

జపాన్ నౌకా సంస్థ మిట్సు బిషి కంపెనీకి తేజ తీసుకున్న నౌకలకు సంబంధించి వాటి ధరలో అయిదు శాతం డబ్బును 1963 మే నాటికి చెల్లించవలసివున్నది.

జయంతి నౌకాసంస్థ ఈ డబ్బు చెల్లించనేలేదు. అందుచేత ప్రాసిక్యూషన్ న్యాయవాది కూపర్ ధర్మతేజను 'మిట్సు బిషికంపెనీకి, డబ్బు ఎవరు చెల్లించారు' అని అడిగారు.

'నేనే స్వయంగా ఆ డబ్బు చెల్లించాను' అని తేజ సమాధానం చెప్పారు.

కూపర్ : ఏ బ్యాంకు కవుంటునుంచి ?

తేజ : స్విట్జర్లాండ్‌లో నా కున్న ఎక్కవుంట్ల నుంచి.

కూపర్ : చెల్లింపు మొత్తం పట్టీతో సహా 339 వేల పౌండ్ల స్టెర్లింగులు వున్నది కదా. ఇంతపెద్ద మొత్తాన్ని ఏ బ్యాంకులో వుంచారు?

తేజ: చెల్లింపు మొత్తం 311 వేల పౌండ్ల స్టెర్లింగులే. పట్టీ ప్రశ్న లేదు. ఇక బ్యాంకు విషయమంటారా, నేను భారత్ నివాసిని కాదు. నాకు స్విట్జర్లాండ్‌లోని అనేక బ్యాంకులలో డబ్బు వుంది.

కూపర్ : అయితే మీరు చెల్లించిన తాలుకు రశీదు చూపగలరా?

తేజ : నావద్ద లేదు. అని కోస్టారికాలోని బ్యాంకర్ ఎడివిట్‌ను తయిన చూపించారు.

కూపర్ : కోస్టారికాలో మీరు బ్యాంకర్ ఎడివిట్‌ను సంపాదించగా, స్విట్జర్లాండ్ బ్యాంకులనుంచి ఎందుకు పొందలేదు.

ధర్మతేజ సమాధానం చెప్పలేదు.

అప్పుడు న్యాయవాది కూపర్ మిట్సు బిషికంపెనీ ఉద్యోగి ఒకరు న్యూఢిల్లీ తేజ స్టేట్సు ముందు సమర్పించిన ఎడివిట్‌ను ధర్మతేజ దృష్టికి తెచ్చారు.

మిట్సుబిషికంపెనీ1963సెప్టెంబరు25వ తేదీన స్విట్జర్లాండ్‌లో ఒకబాంకులో వరుణా కార్పొరేషన్‌కు గల ఎక్కవుంటుకు 359 వేల పౌండ్ల స్టెర్లింగులను చెల్లించినట్లు ఆ ఎడివిట్‌లో వుంది. ఈ వరుణా కార్పొరేషన్ అనే కంపెనీని ధర్మతేజ ఏజంటు ఎడ్వర్డ్ ఎస్ అనే వ్యక్తి (న్యూయార్కు) ప్రారంభించాడు. 1963 సెప్టెంబరు 26 వ తేదీన 311 వేల పౌండ్ల స్టెర్లింగుల డబ్బును ఈ ఎస్ అనే వ్యక్తి బ్యాంకు నుంచి తీసుకున్నాడు.

పై ఎడివిట్‌లోని విషయాన్నిబట్టి న్యాయవాది కూపర్ ధర్మతేజను ఇలా ప్రశ్నించారు :

కూపర్ : మిట్సు బిషి కంపెనికి చెల్లించిన డబ్బు మీ స్వంత నిధులకు సంబంధించినది కాదు. జయంతి షిప్పింగ్ కంపెనీ పేర మిట్సు బిషి కంపెనీ నుంచి తీసుకున్న బుణం. ఈ బుణాన్ని మీ స్వంతానికి వినియోగించుకున్నారు, అవునా ?

తేజ : లేదు. ఆ డబ్బు నా చేతికి వచ్చినట్లయితే మిట్సు బిషి కంపెనీ తన బకాయిలను సర్దుబాటు చేసుకునేది. వరుణా కార్పొరేషన్ అనే సంస్థకు నాకు ఎలాంటి సంబంధంలేదు. కాబట్టి ఆ కంపెనీ పేర జమ అయిన డబ్బు నాకు రాలేదు.

అంతకుముందు తేజ సాక్ష్యమిస్తూ జయంతి నౌకాసంస్థకు తాను ట్రస్టీనని, మిట్సుబిషి కంపెనీ నుంచి పొందిన 12 లక్షల డాలర్ల డబ్బును ట్రస్టీగా మాత్రమే లండన్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తన పేరఎక్కవుంటులో వుంచానని చెప్పారు. ఈ వాదాన్ని ప్రాసిక్యూషన్ న్యాయవాది కూపర్ నిరాకరించారు.

కూపర్ : "డబ్బుగాని, పట్టీ డబ్బుగాని మీ స్వంత ఎక్కవుంటులోనే వేయాలని మీరు, మీ భార్య స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియాను ఎన్నో ఉత్తరాలు వ్రాయడమేగాదు. రిమైండర్లు కూడా ఇచ్చారు. ఆ డబ్బుకూడా మీదేనని కూడా ఆ ఉత్తరాలలో స్పష్టంగా వ్రాశారు. ఇదే నా 'ట్రస్టీ' అనేవ్యక్తి ఉపయోగించే భాష?

తేజ : అవును. అదేభాష. జయంతి షిప్పింగ్ కంపెనీ ట్రస్టీలుగా ఆ డబ్బు మీపేర వుంచుకొనాలన్నదే నా ఉద్దేశం.

కూపర్ అది మీ మాతృభాష కాదులు? (ఒక ఉద్దేశంలో మరొక వ్రాత వ్రాయడం)

తేజ : అవును.

కూపర్ : బుణం తీసుకున్న విషయం జయంతి కంపెనీకి చెందిన ఏ పత్రంలోను లేదేమి?

తేజ : బ్యాంకులో వున్న డబ్బు అనే శీర్షిక క్రింద కొంత, పూర్తిగానిజేరం అనే శీర్షిక క్రింద మరికొంత డబ్బు పత్రాలలో పేర్కొనబడి వుంది.

అంతకూ అది బుణానికి సంబంధించిన డబ్బేకాదో తేజ చెప్పలేదు.

కూపర్ : బుణం తెచ్చిన (మిట్సు బిషి కంపెనీ నుంచి) విషయం మీ కంపెనీ డైరెక్టర్లందరికీ తెలుసునని మీరే చెప్పారు. కాని కంపెనీ రికార్డులలో మాత్రం ఎక్కడా లేదు. అంటే ఈ విధంగా రికార్డు చేయకపోవడాన్నిబట్టి మీరు, మీ డైరెక్టర్లు కలసికట్టుగా భారతీయ కంపెనీల చట్టంలోని 292 వ సెక్షన్‌ను ఉల్లంఘించినట్లు అవుతుందా కాదా ?

తేజ : అలా అని నేను భావించడంలేదు.

కూపర్ : 1966 వరకు మా కంపెనీ బుణాలరూపంలో ఎంతో డబ్బు సంపాదించింది ?

తేజ : కంపెనీని స్వాధీనం చేసుకునేవరకు బాగానే నడిచింది. రాజకీయ దురుద్దేశాలతో స్వాధీనం చేసుకోబడింది. ఇలా జరగకపోతే బుణాలు చెల్లించబడివుండేవి.

ధర్మతేజ గొప్ప నాయకుడన్న భ్రమ

విన్నసంధ్యాన్నాం కూపర్ లండన్‌కు చెందిన వొకల బ్యారిస్టర్ బ్రోకర్ శ్రీ పీటర్ గార్డన్ నుంచి సాక్ష్యం తీసుకున్నారు.

శ్రీ గార్డన్ తన సాక్ష్యంలో ఇలా చెప్పారు: "ధర్మతేజ నాకు 1961 నుంచి తెలుసు. 1961 లో భారత ప్రధాని శ్రీ నెహ్రూను కూడా కలుసుకున్నాను.

ధర్మతేజకు భారతదేశంలో ఎంతో గౌరవం వున్నదని నేను భావించేవాడిని.నేను శ్రీ మొరార్జీ దేశాయ్‌ని, శ్రీ ఎస్. కె. పాటిల్‌ను కూడ

బంగారం, విదేశకరెన్సీ దొంగరవాణా కేసులు

లోక్‌సభలో శ్రీ మొరార్జీ కుమారుని పైన, మరి కొందరి పైన ఆరోపణలు

న్యూఢిల్లీ, నవంబరు 27 : వ్యవస్థా యాంగళా మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా కాంగ్రెస్ నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయ్ "నాకు తెలిసినంతవరకు ఆలాంటి కేసు కుమారుడు దొంగబంగారంతో పనంబరు రాలేదు అని ప్రకటించారు.

24 న తేదీన పట్టుబడ్డారన్న ఆరోపణ బొంబాయిలో రు. 64 లక్షల విదేశ నిన్న లోక్ సభలో జరిగింది. అయితే దేశ కరెన్సీమోసం, ఏర్ ఇండియా సిబ్బందిలోలూచి వగైరాలు అధికారులు పట్టుకున్నారన్న వార్త లపై శ్రీ ఆతల్ బిహారీ వాజపాయ్ (జన సంఘ) డాక్టర్ డి. ఎస్. కఠోడియా (స్వతంత్ర) శ్రీజ్యోతిర్మయిబాసు(మార్క్సిస్టు) శ్రీ శశిభూషన్ (కా. కాం) శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి (ఇం) కలసి సంయుక్త నోటీసు ఇచ్చిన సందర్భాన ప్రశ్నను సభవారు చర్చిస్తున్న సమయంలో శ్రీ శశిభూషన్ ఈ ఆరోపణ చేశారు.

రెవెన్యూ ఇంటలిజెన్సు డైరెక్టరును ట్రాన్స్‌ఫర్ చేశారని, ఈ వ్యవహారాన్ని కప్పి పుచ్చడానికి ప్రయత్నిస్తున్నారని కూడా శ్రీ శశి భూషన్ అన్నారు. ఈయన ఈ ఆరోపణ చేస్తున్నప్పుడు శ్రీ మొరార్జీ సభలో వున్నారు.

శ్రీ శశిభూషన్ తన ఆరోపణను వివరిస్తూ

(మిగతా 5వ కాలంలో)

విజయవాడ మున్సిపల్ సమావేశంలో వాగ్యుద్ధం

రెండుసార్లు ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

విజయవాడ, నవంబర్ 27 : మొన్నటి నుండి నిన్న టికి వాయిదా పడిన మున్సిపల్ కవున్సిలు సాధారణ సమావేశం నిన్న వాయిగు గంటల సేపు చర్చలు జరిపి మళ్లీ రేపు మధ్యాహ్నానికి వాయిదా పడింది.

212 అంశాలుగల చర్చనీయాంశాల జాబితాలో మొన్నటి రోజు 4 అంశాలు, సమావేశం జరిగిన 4 గంటలలో 7 అంశాలపై మాత్రమే చర్చ జరిగింది. 6 అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. 7వ అంశంపై సుదీర్ఘమైన చర్చ జరిగిన తరువాత వాయిదా వేశారు.

ఈ రోజు వాయిగు గంటల కాలంలో చాలా వరకు సభ్యుల వాగ్వివాదంతోను, పోలింగ్ డివిజన్ రికార్డు చేయటంతోనే సరిపోయింది. ఈ నాలుగు గంటల చర్చలలో ప్రతిపక్ష సభ్యులు రెండు పర్యాయాలు నిరసన ప్రకటిస్తూ నిష్క్రమించారు. అధికార పక్ష సభ్యులలో ఒకరు శ్రీ కె. పాపుమయ్యకూడా ఒక దశలో సమావేశం ఒక పద్ధతి ప్రకారం జరగటం లేదని, ప్రతి సభ్యుడు తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నాడని, అందుకు నిరసనగా తాము సభనుండి నిష్క్రమిస్తున్నామని ప్రకటించి వెళ్లిపోయారు.

మాతవంగా పై స్థాయికి తెచ్చిన మున్సిపల్ హైస్కూళ్లు మొగల్రాజపురం, కొత్త పేట, మాచవరం మున్సిపల్ హైస్కూళ్లలో సిబ్బంది నియామక నియమం చర్చకు వచ్చినప్పుడు ఎగ్జిక్యూటివ్ కవున్సిలువారు ఆమోదించిన రీతిగా లూ ఉద్యోగాలు శాంక్షన్ చెయ వలసిందిగా కోరుతూ శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. శ్రీ దేవరాయి సుబ్బరామయ్య బలపరిచారు.

మొగల్రాజపురం హైస్కూలు విషయంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ పొరపాటుగా తీర్మానించిందని హెడ్‌మాస్టరు ఒక పీరింగ్ మేస్టరును నియమించవలసినదిగా కోరి ఉండగా ఎగ్జిక్యూటివ్ కవున్సిల్ డ్రాయింగు మేస్టరును శాంక్షన్ చేసిందని, అందువల్ల పీరింగ్ మాస్టరును తక్షణ నియమించాలని కోరారు. ఇది అక్కడి విద్యార్థుల అభిప్రాయము, ప్రజాభిప్రాయము అనికూడా ఆయన స్పష్టం చేశారు.

ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా కవున్సిలు నిర్ణయం చేస్తున్నదన్న భావం వ్యక్తమవుతున్న శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు భాషకు శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు తమ అభ్యంతరం తెలియజేశారు. పౌరుల అభిప్రాయమేమో తమకు లిఖితపూర్వకమైన ఆధారాలేవీ లేవని ఆయన నిజం చేశారు.

డా. కె. విష్ణువర్ధనరావు, చలసాని వెంకటరత్నం, పోతిన చిన్న యీ విషయంపై ప్రసంగించిన తరువాత సభ నిర్వహణలో చైర్మన్ పార్లమెంటరీ సాంప్రదాయాన్ని పాటించడం లేదని, ప్రతిపక్ష సభ్యులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయటానికి పూర్తి అవకాశాలు యివ్వటం లేదని అందుకు నిరసనగా తాము సభ నుండి నిష్క్రమిస్తున్నామని ప్రకటించి వెళ్లిపోయారు.

తరువాత ప్రజారోగ్య సిబ్బందికి ఇస్తున్న దుస్తుల క్రింద 65 వేల రూపాయలు శాంక్షన్ చేయవలసినదిగా శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు తీర్మానం ప్రతిపాదించారు. 95 వేల రూపాయలు శాంక్షన్ చేయవలసినదిగా శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు సవరణ ప్రతిపాదించారు. ఈ విషయమై చాలాసేపు వాగ్వివాదం జరిగింది. హెల్తు ఆఫీసరు ఎంత దుస్తుల వివరాలను తెలియజేశారు. ఈ విషయమై చర్చ జరుగుతుండగా చర్చనీయాంశాలు హెచ్చుగా ఉన్నాయని యిప్పటికే కాలాతీతమయిందని అందువల్ల సభ వాయిదా వేయవలసినదిగా శ్రీ చలసాని వెంకటరత్నం తీర్మానం ప్రతిపాదించారు. శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు బలపరిచారు. వాయిదా తీర్మానం వోటుకు పెట్టారు. 16 మంది అనుకూలంగా, 21 మంది వ్యతిరేకంగా వోటు చేశారు. వాయిదా తీర్మానం వీగిపోయింది

తరువాత సవరణ వోటును పెట్టారు. సవరణకు అనుకూలంగా 17 వ్యతిరేకంగా 22 వోట్లు వచ్చి సవరణ వీగిపోయింది. తరువాత అసలు తీర్మానం వోటుకు పెట్టారు. తీర్మానానికి అనుకూలంగా 21 వోట్లు, వ్యతిరేకంగా 17 వోట్లు వచ్చి తీర్మానం ఆమోదింపబడినట్లు ప్రకటింపబడింది. డివిజన్ పోల్ రికార్డు చేయవలసినదిగా కోరారు. మినిట్స్‌బుక్‌లో అలాచేయగా వోటింగ్‌లో పాల్గొనని శ్రీ కె. పాపుమయ్య తీర్మానానికి అనుకూలంగా వోటు చేసినట్లు మినిట్స్‌బుక్‌లో రికార్డు చేసినట్లు శ్రీ చలసాని వెంకటరత్నం వైస్ చైర్మన్ దృష్టికి తెచ్చారు. పొరపాటు అని అంగీకరించి సవరించారు. డివిజన్ రికార్డు చేయమని కోరటం సభా కార్యక్రమాన్ని కాలయాపన చేయించి పురపాలక సంఘాన్ని రద్దు చేయటానికి తగిన వాతావరణం సృష్టించడానికి అని శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు తమ అభ్యంతరం తెలిపారు.

తరువాత మునిసిపాలిటీకి స్థలాలను సేకరించటంలో సబ్ కలెక్టరు నిర్ణయించిన పరిహారపు డబ్బు చాలదని స్థల యజమానులు హైకోర్టులో అప్పీలు చేసిన ఫలితంగా పురపాలకసంఘంవారు మొత్తం 1 లక్ష 50 వేల రూపాయలకు పైగా చెల్లించాల్సి వచ్చింది.

ఈ విషయమై పురపాలక సంఘానికి ఏమీ నోటీసులు రాలేదని, అప్పీలు చేసుకునే సమయం లోపుగానైనా సబ్ కలెక్టరు మున్సిపాలిటీకి తెలియజేయలేదని, అందువల్ల మున్సిపాలిటీ పార్టీగా చేరి అప్పీలు చేసుకునే అవకాశం లేకపోయిందని ఆఫీసు నోట్‌లో పేర్కొనబడింది.

సౌకర్యంగా యీ విషయంలో చర్చించి సరాలన్నీ సేకరించి ఒక నిర్ణయం తీసుకోటానికి వీలుగా యీ అంశాన్ని వాయిదా వేయవలసినదిగా శ్రీయుతులు చలసాని వెంకటరత్నం, కాట్రగడ్డ రాజగోపాలరావు బలపరచినట్లు అన్నవన్నిను, డా. కె. విష్ణువర్ధనరావు కోరారు.

ఈ విషయంలో ఆఫీసు నిష్క్రియ పైకి నిరసనగా ప్రతిపక్ష సభ్యులు సభ నుండి నిష్క్రమించారు. ఈ విషయంలో మున్సిపల్ కవున్సిలు న్యాయ సలహాదారు అభిప్రాయం కూడా తెలుసుకోవలసి ఉన్నందున సమావేశాన్ని ఎల్లుండికి వాయిదా కోరుతూ శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు తీర్మానం ప్రతిపాదించారు. ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదింపబడింది.

శాసన మండలికి ఎన్నికలు

గుంటూరు జిల్లా స్థానిక సంస్థల నుండి ముగ్గురి పోటీ

గుంటూరు, నవంబర్ 27 : రాష్ట్ర శాసనమండలికి గుంటూరుజిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి జరుగుతున్న ఎన్నికలలో ముక్కోణపు పోటీ జరుగుతుంది.

నామినేషన్ల ఉపసంహరణ గడువు నిన్న తీరిపోయింది. శ్రీ ఎం. రామమూర్తి తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. పోటీలో కొత్త జాబితాలో తమ పేరును నమోదు చేయించుకోలేదన్న కారణంగా శ్రీ కె. కృష్ణారావు నామినేషన్ తిరస్కరింపబడింది. కొత్త కాంగ్రెసు బలపరుస్తున్న శ్రీ వి. నాగేశ్వరరావు, శ్రీ ఎన్. వెంకట్రావు, శ్రీ ఎన్. కనకయ్య ప్రస్తుతం రంగంలో ఉన్నారు.

ఈ నియోజకవర్గంలో గుంటూరుజిల్లా, ఒంగోలుజిల్లాలలో కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. పోలింగ్ డిసెంబరు 18 వ తేదీన జరుగుతుంది. మొత్తము 1489మంది వోటర్లు ఉన్నారు.

దరోగానాయకత్వంపై వివాదం పరిష్కారానికి పధాని జోక్యం

బీహార్ కొత్త కాంగ్రెసు శాసనసభా పార్టీ కార్యవరం అభ్యర్థన: రెవెన్యూ మంత్రి వెల్లడి

పాట్నా, నవంబర్ 27 : బీహార్ కొత్త కాంగ్రెసు శాసనసభా పార్టీ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై, ముఖ్యమంత్రి శ్రీ దరోగాప్రసాద్‌రాయ్ నాయకత్వంపై వచ్చిన వివాదం ఫలితంగా రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించేందుకు జోక్యం చేసుకోవలసినదిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని అర్థిస్తూ ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

శాసనసభ శీతాకాలం సమావేశం నేడు ప్రారంభం కావలసి ఉన్న తరుణంలో ఏర్పాటు అయిన ఈ సమావేశానికి ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు.

సమావేశానంతరం రెవెన్యూ మంత్రి శ్రీ చంద్రశేఖర్‌సింగ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కార్యవర్గం 90 నిముషాల సేపు సమావేశమై, నాయకత్వం మారాలని పార్టీలో ఒక వర్గం కోరుతున్నందువల్ల ఏర్పడిన ఉద్రిక్తతను చర్చించిందని తెల్పారు.

సమావేశం స్నేహపూరిత వాతావరణంలో జరిగిందని ఆయన చెప్పారు.

ప్రధానమంత్రి ఈ సమస్యను పరిష్కరించే వరకు పార్టీ సమైక్యంగా వ్యవహరించగలదని సమావేశానికి హాజరయిన సభ్యులందరూ అన్నారని కూడా శ్రీ చంద్రశేఖర్‌సింగ్ చెప్పారు.

తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడటం తమవర్గం పైఖరికి విజయమని కొత్త కాంగ్రెసు అసమ్మతివర్గం నాయకుడు శ్రీ రమేశ్ ఝా అన్నారు. మాకు ఉన్న విభేదాలన్నీ పార్టీ నాయకునితోనే ఉన్నాయి. అందువల్ల పార్టీ విశ్వాసం పొందడం ద్వారా గాని, లేదా పార్టీ అధినేత శ్రీమతి గాంధి మధ్యవర్తిత్వం ద్వారా గాని వాటిని పరిష్కరించుకోవాలి. ఈ పరిస్థితిని చక్కబరచవలసింది ముఖ్యమంత్రియేనన్న భావం ఒకటి సృష్టించబడింది. ప్రధాన మంత్రి మధ్యవర్తిత్వానికి నివేదించాలని పార్టీ ఏకగ్రీవంగా నిర్ణయించడం వల్ల, ఇప్పుడ మేము, శ్రీమతి గాంధి ఎదుట ముఖ్యమంత్రి, ఆయన సహచరులతో సరిసమాన ప్రతిపత్తికాస్థి ఉంటాం. తీర్మానాన్ని ఆమోదించి, పరిస్థితిని ఉపశమింపజేసినందుకు ముఖ్యమంత్రి విజ్ఞతను మేము అభినందిస్తున్నాం. అని ఆయన వివరించారు.

ఆరోగ్యశాఖ మంత్రి, రాష్ట్ర బి. కె. డి. అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాల్‌సింగ్‌తోనూ, ఆటవీ శాఖామంత్రి, అఖిలభారత జార్ఖండ్ పార్టీ అధ్యక్షుడు అయిన శ్రీ బగన్ సింబ్ రామ్‌తోనూ కూడా తాము చర్చలు జరిపినట్లు రెవెన్యూ మంత్రి చెప్పారు. (వీరు ఇద్దరూ కూడా బి. కె. డి., జార్ఖండ్, సంయుక్త జార్ఖండ్, పోటీ పి. ఎస్. పి., కోషిత్ దళ్‌లో ఒక వర్గంలో ఏర్పడిన మినీ ఫ్రంటుకు చెందినవారు.)

కొత్త కాంగ్రెసు నాయకత్వంలోని నిశ్రమ మంత్రివర్గానికి నుప్పు తెచ్చిపెట్టగల చర్య ఏదీ తొందరపడి తీసుకునే సంకల్పం మినీ ఫ్రంటుకు లేదని ఆటవీ, ఆరోగ్య శాఖల మంత్రులు తమకు హామీ యిచ్చారని శ్రీ సింగ్ తెలియజేశారు. అయితే ప్రభుత్వం తీసుకున్న కొన్ని తప్పుడు నిర్ణయాలను గూర్చి వారు ఉభయులు విచారం వెలిబుచ్చారని, వాటిని సరిదిద్దాలని వారు కోరారని అన్నారు. వారి సాధక బాధకాలను ముఖ్యమంత్రికి తెల్పగలమనికూడా శ్రీ సింగ్ చెప్పారు.

న్యూఢిల్లీ, నవంబర్ 27 : జనసంఘం మాజీ నాయకుడు స్వర్గీయ దీన్‌దయాల్ ఉపాధ్యాయ మృతి రాజకీయ కారణాలు నివి లేవు, ఆయన మృతికి దారి తీసిన పరిస్థితులను గూర్చి విచారణ జరిపేందుకు ఏకసభ్య విచారణ సంఘం భావించింది.

పేరుశనగ మరియు ద్రాక్ష

పేరుశనగ మరియు ద్రాక్ష పండ్లను పండించు ప్రగతిశీలురైన వ్యవసాయదారులు పుష్కలమైన, విశిష్టత గల పంట కోసం

బోరాక్స్ జల్లుతారు

ఆంధ్రప్రదేశ్‌లో పేరుశనగ పండించే వ్యవసాయదారులు సంవత్సరమునకు ప్రతి హెక్టేరుకు (దాదాపు 2½ ఎకరములు) 1600 లీటర్ల నీటిలో 8 కి.గ్రా. బోరాక్స్‌ను కలిపి ఆ ద్రావకమును పంట మొలిచిన 45 దినముల తరువాత ఆకుల మీద జల్లుతారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ద్రాక్షపండ్ల వ్యవసాయదారులు సంవత్సరమునకు ప్రతి హెక్టేరుకు (దాదాపు 2½ ఎకరములు) 18 కి.గ్రా. బోరాక్స్‌ను నీటిలో 0.4 నుండి 0.5 శాతము వరకు శక్తి గల ద్రావకముగా చేసి తరచుగా ఆకుల మీద జల్లుతారు. లేదా, సంవత్సరమునకు ప్రతి హెక్టేరుకు (దాదాపు 2½ ఎకరములు) 50 కి.గ్రా. బోరాక్స్‌ను అవసరమైన ద్రాక్ష ఆకులను కోసిన తరువాత, ఆరు నెలల వ్యవధిలో 4 లేక 5 పాళ్లు భూమిలో కలప వచ్చును.

బోరాక్స్ ఇచ్చుట పేర్కొనబడిన మా డిస్ట్రిబ్యూటర్ల వద్ద లభించును:

మెసర్స్ జీవన్‌దాస్ లారీతీ & సన్స్, దోర్ నెం. 11-52,21, గుడివాడ వారి వీధి, విజయవాడ.1

పేరుశనగ, ద్రాక్ష మరియు ఇతర పంటలలో బోరాన్ లోపము వలన కలిగే పరిణామములను గురించి మరియు వాటిని ఎల్లగ వరి చేసుకోవాలో అన్న దానిని గురించి పూర్తి వివరములను ఈ ఎడ్రెస్ నుండి పొందగలరు:

బోరాక్స్ మొరార్జీ లిమిటెడ్,
మహాత్మా గాంధీ రోడ్,
అంబర్‌నాథ్, జిల్లా: థాన్,
మహారాష్ట్ర స్టేట్

BM : 1870

ఇప్పుడు విదేశములకు సులభముగా పోవచ్చును!
'పి' ఫారం నిర్బంధములు చాలవరకు తగ్గింపబడినవి

క్రితం మూడు ఏళ్ళలో మీరు విదేశాలకు పోయి ఉండనట్లయితే, ఇప్పుడు 'పి' ఫారం లేకుండా బయలుదేరండి.

నేడే ఎయిర్-ఇండియాను గాని, లేక మీ ట్రావెల్ ఏజెంట్‌నుగాని చూడండి. వారు మీకు ఒక ప్రత్యేక సదుపాయమును చేకూరుస్తారు.

ఎయిర్-ఇండియా

AI. 9995

మమ్మలను ఈ క్రింది స్థలాలలో కలుసుకోండి : మద్రాస్ : ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ బిల్డింగ్, మౌంట్ రోడ్, ఫోన : 86193 □ మధురై : c/o ఇండియన్ ఎయిర్ లైన్స్, పాండ్యన్ హౌస్, వెస్ట్ వెలుమాళ్ పేస్ట్ స్ట్రీట్. ఫోన : 22795. ఇంటి ఫోన : 26668 □ కోయంబత్తూర్ : c/o ఇండియన్ ఎయర్ లైన్స్, ఇండియా హౌస్, ట్రిచి రోడ్. ఫోన : 22206. ఇంటి ఫోన : 22084 □ కొచ్చిన్ : ఎయిర్ ఇండియా హౌస్, ఎర్నాకుళమ్ సౌత్. ఫోన : 31295. ఇంటి ఫోన : 3450 □ హైదరాబాద్ : c/o ఇండియన్ ఎయిర్‌లైన్స్, బషీర్ బాగ్ రోడ్. ఫోన 32951. ఇంటి ఫోన : 36292 □ బెంగుళూర్ : 64, మహాత్మా గాంధీ రోడ్. ఫోన : 50615 & 51344. ఇంటి ఫోన : 3262.
లేక, మా జనరల్ సేల్స్ ఏజెంటులైన ఇండియన్ ఎయర్‌లైన్స్‌ను గాని (మద్రాస్‌లో తప్ప),
లేక, మీ ట్రావెల్ ఏజెంట్‌ను గాని కలుసుకోండి.

ఎలెక్ట్రోప్లేటింగ్ & పాలిషింగ్ ఉపకరణములు & పరికరములు

- సర్జికల్ యంత్రములు
- ఆనేక రకములు
- నికరమైనవి
- శ్రద్ధగల సేవ

నమ్మకమైన పేరు జ్ఞాపకముంచుకొనండి

MATHURADAS BROS & Co.
76/78 Thakurdwar Road. BOMBAY-2 BR

రెండు తరాలుగా సేవ చేయుచున్న సంస్థ

టిక్కెట్టు రు. 1/- డ్రా తేది: 30.12.70

డి. బి. ఛారిటీస్ ఫండ్

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మెమో నెం. 5028 PL తేది 11—9—70 ప్రకారం అధికారానుమతి పొందినది.

గ్యారంటీ
మొదటి బహుమతి రు. 1,50,000
మరియు 600 పైగా ఇతర రొకడ బహుమతులు

ఆనరరీ శెక్రటరీ, డి. బి. ఛారిటీస్ ఫండ్
15, పోర్టుగీస్ చర్చి వీధి, కలకత్తా—1.

"ఒక్కక్కప్పుడు పని పత్తిడి జాస్తి అయి విపరీతంగా తలనొప్పి వస్తోంది"

అంటారు బొంబాయిలో ఆఫీసరు విసిన్‌వైస్

తలనొప్పా? సత్వర నివారణకు అనాసిన్ తీసుకోండి

బలీయమైనది పెద్దల కొరకు—
సురక్షితమైనది పిల్లల కొరకు

అనాసిన్ బలీయమైనది—ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు జేసే బాధా నివారక పదార్థాలు ఎక్కువగా కలిగి యున్నది. అనాసిన్ సురక్షితమైనది—ఇది డాక్టరు ఇచ్చే ప్రిస్క్రిప్షన్‌లాంటి మందుల కలయిక. అనాసిన్—తలనొప్పి, జలుబులు, ఫ్లూ, పడుచొప్పి, వంటి నొప్పి, కండరాల నొప్పులకు, తీసుకోండి.

బలీయమై, సురక్షితమైన
అనాసిన్
భారత దేశంలో అధిక జనాదరణ పొందిన బాధానివారిణి
4 విధాలుగ పనిచేస్తుంది

A-44 Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

కిర్లోస్కర్ ఎంజిను ఒకదానిని బ్యాంక్ లోన్ సహాయముతో తీసుకోండి



కొద్దిపాటి డబ్బును చెల్లించండి
మిగిలినదానిని బ్యాంకువారు అప్పుగా తీరుస్తారు.

మీ దగ్గర్లోని కిర్లోస్కర్ వారి ఉత్పత్తుల వ్యాపారి ఈ విషయంలో మీకు మంచి చెడ్డలు చెప్పి సహాయపడును.

Kirloskar

ఉత్తమమైన డీసెల్ ఎంజిన్ల ఉత్పత్తి దాటిన
కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లిమిటెడ్
కిర్కీ, పూనా-3 (ఇండియా)

Tom & Bay/KO-7086-T1

® Registered User—Kirloskar Oil Engines Ltd., Poona-3.

అధికారం పొందిన డీలర్లు : శ్రీ కుసుమ హరనాథ్ ఇంజనీరింగ్ కం., పీల్డ్ మునిసిపల్ ఆఫీస్ రోడ్, విజయవాడ-1. మునిసిపల్ బిల్డింగ్స్, 1/227 బస్ స్టాండ్, కర్నూల్. — దాబా గార్డన్స్, మెయిన్ రోడ్, విజయనగరం-1. — హోటల్ ద్వారకా సదనం, మెయిన్‌రోడ్, శ్రీకాకుళం. * శివ ఇంజనీరింగ్ కం., స్టేషన్ రోడ్, గుంటూరు-1.—శ్రీ దర్శా రెడ్డు ఇంజనీరింగ్ కం., మెయిన్ రోడ్, కాకినాడ-1. * వీరభద్ర బారన్ ఫౌండ్రీ, బసివిరెడ్డి పేట, నిడదవోలు, పశ్చిమ గోదావరి జిల్లా. * శ్రీ నాయక్ ఇంజనీరింగ్ కం., పెన్నియమ్మన్ కోయిల్ స్ట్రీట్, చిత్తూరు. * రెడ్డి & కంపెనీ రైల్వేస్టేషన్ రోడ్. తాడిపత్రి, అనంతపురం. * విక్టరీ (లీడర్స్), సుభేదార్ పేట, వెల్లూరు. * మునగ ఏజన్సీస్, పి. బి. నెం. 24, 17/75, వై. వి. స్ట్రీట్, కడప. * హైదరాబాద్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, 128, మహాత్మా గాంధి రోడ్, సికిందరాబాద్. — 2—2—122, కొత్త బస్ స్టాండ్ రోడ్, మహబూబ్‌నగర్. * వారాల్టన్ (లీడర్స్), సుభాష్ రోడ్, బస్ స్టాండ్‌వద్ద, నల్గొండ. * తెలంగాణా (లీడర్స్), జైప్రకాష్ నారాయణ్‌రోడ్, వరంగల్.— స్టేషన్ రోడ్, ఖమ్మం.

3వ కాలం తరువాయి

శ్రీ దేశాయ్ కుమారుడు కారులో ప్రయాణం చేస్తున్నారని, మీరట్‌మంటి ఎస్తూ వుండగా పట్టుబడ్డారని అంటూ శ్రీ మొరార్జీ అంటే ప్రభుత్వానికి అంతభయంలేనికి ? అని ప్రశ్నించారు.

దీనికి మంత్రి శ్రీ మిర్జా సమాధాన మిస్తూ ఎవరివి ఎక్కడ అరెస్టు చేశారు వగైరా సమాచారం తెలియదని, ఈ అరెస్టును గురించి దొంగ బంగారాన్ని పట్టుకొనడాన్ని గురించి వివరాలు అందజేస్తే దర్యాప్తు చేయించగలమని అన్నారు.

మహారాష్ట్ర డిప్యూటీ మంత్రి శ్రీ వి. బి. హిరే ఒక లండన్ బ్యాంకుకు ఇచ్చిన డ్రాఫ్టును అది పోర్జరీ చేసిందనే ఆరోపణ మీద విచారించారని, ఈ డ్రాఫ్టును శ్రీ చంపక్‌లాల్ షా అనేవారు శ్రీ హిరెకు ఇచ్చారని శ్రీ వాజపేయి చెబుతూ ఈ ఆరోపణలను గురించి కేంద్ర శాఖవారు దర్యాప్తు చేస్తున్నారా అని ప్రశ్నించారు.

ఈ డ్రాఫ్టు శ్రీ షాకు ఎలా వచ్చింది ? ఈ మంత్రి లండన్‌కు కులాసాగా ప్రయాణాలు చేశాడా ? అని కూడా ప్రశ్నించారు.

దీనికి మంత్రి శ్రీ మిర్జా సమాధాన మిస్తూ నోటీసు ఇచ్చిన తీర్మానంలోని అంశానికి దీనికి సంబంధం లేదన్నారు.

దొంగ బంగారం రవాణా, విదేశ కరెన్సీ నిబంధనల ఉల్లంఘనలలో పెద్దలైనవారు చాలున వుంటున్నారన్న అభిప్రాయాన్ని శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి, శ్రీ జ్యోతిర్మయి బాసు వ్యక్తం చేశారు. దొంగరవాణాలలో ఏర్ ఇండియా సిబ్బంది లాలూచీ పట్ల శ్రీ వాజపేయి, శ్రీ శాస్త్రి అందోళన వ్యక్తం చేశారు.

చిన్నవారిని పట్టుకొని కటినంగా శిక్షిస్తూ, పెద్దలను స్వేచ్ఛగావదులుతున్నారన్న ఆరోపణలో నిజం లేదని మంత్రి అన్నారు.

ఉబ్బసము నకు
నోఆస్తమా పౌడరు,పిల్సు,సిరప్,రేడికోపిల్సు
రేడికోసిరప్,వాడినయడల ఎంతకఠినమైన
ఉబ్బసమైనను నయమగును
ము కెమిస్టును అడగండి లేదా మాకువ్రాయండి
కల్పతరు ఫార్మశీ (రిజిష్టరు) రాజమండ్రి

బెంగాల్లో విచ్చలవిడి దౌర్జన్య చర్యలు

పెక్కుచోట్ల పోలీసు కాల్పులు: ముగ్గురి మృతి: కృష్ణనగర్‌లో కర్ఫ్యూ

కలకత్తా, నవంబరు 27: కలకత్తా, హౌరా, నాడియా, 24 పరగణాల జిల్లాలలో గత 24 గంటలలోను దౌర్జన్య చర్యలు విపరీతంగా పెరిగిపోయినవి.

పోలీసులకు, తీవ్రవాదులకు మధ్య జరిగిన సంఘర్షణలలో ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్‌తో సహా ముగ్గురు మరణించారు. ఎనిమిదిమంది పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. నలుగురు కత్తిపోట్లకు గురిఅయ్యారు.

నక్సలైట్ల దవర్జన్యాలకు కేంద్రమైన కృష్ణనగర్ (నాడియాజిల్లా ముఖ్యపట్టణం)లో దౌర్జన్యాలు విచ్చలవిడిగా జరుగుతున్నందున నిన్న సాయంత్రం నుంచి నిరవధికంగా కర్ఫ్యూ విధించారు.

హౌరా, కలకత్తాలలో బాంబులతోను, ద్రావకం సీసాలు, కత్తులతో దాడిచేసిన గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు తొమ్మిదిబార్లు కాల్పులు జరిపారు. పోలీసు కాల్పులలో ఎవరూ గాయపడలేదు.

హౌరాలో ఒక హైస్కూలుపై నిన్న దుండగులు దాడి చేశారు. అక్కడ పోలీసులతో సంఘర్షణ జరిగింది. బాంబులు విసరగా నలుగురు పోలీసులు గాయపడ్డారు. పోలీసులు కాల్పులు జరిపారు.

నిన్న ఉదయం జోర్‌బగన్ పోలీసు స్టేషన్ ప్రాంతంలో కొందరు దుండగులు ఒక వ్యక్తిని కత్తితో పొడిచారు. అతడిని ఆసుపత్రిలో చేర్చారు.

జాల్పాయ్‌గురి సమీపంలో బిగన్‌బారివద్ద ఒక పోలీసు జీపుపై తీవ్రవాదులు మొన్న రాత్రి బాంబులు విసరగా నలుగురు పోలీసులు గాయపడ్డారు. వీరిని వెంటనే ఆసుపత్రిలో చేర్చారు.

నాడియా జిల్లాలో చక్‌డావద్ద దౌర్జన్యాలు పెచ్చరిల్లగా గత నాలుగు రోజుల నుంచి కర్ఫ్యూ అమలులో వున్నది.

కలకత్తాకు పార్లమెంటు సభ్యుల బృందం

న్యూఢిల్లీ, నవంబరు 27: పోలీసు అత్యాచారాల గురించి దర్యాప్తు చేయడానికి వివిధ పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులబృందం ఈ నెల 29 న తేదీన కలకత్తా వెడుతున్నది.

ఈ ప్రతినిధివర్గంలో సభ్యులు: శ్రీ వి.కె. కృష్ణమీనన్, జ్యోతిర్మయి బాసు, ఎస్. కె. గంగూలి, హిరేన్ ముఖర్జీ, శివచంద్ర జా, మాలిక్ వౌధురి, బకర్ అలీ మీర్జా, ఎస్. సన్యాల్, ఎ. శ్రీధరన్, ఎస్. కుందన్. [illegible] తిరిగి వెళ్లిన తర్వాత రాష్ట్ర పతిని, ప్రధాన మంత్రిని కలుసుకుని నివేదిక సమర్పిస్తారు.

తూర్పు పాకిస్తాన్‌కు స్వపరిపాలన ఇవ్వాలి: అవామీలీగ్ నాయకుని వాదం

ఢాకా, నవంబరు 27: తూర్పుపాకిస్తాన్‌కు స్వపరిపాలన ఇవ్వాలని, అయితే పాకిస్తాన్ నుంచి ఆ ప్రాంతం విడిపోదని అవామీలీగ్ నాయకుడు షేక్‌ముజిబుర్ రెహ్మాన్ చెప్పారు.

పాకిస్తాన్ నుంచి విడిపోయే ప్రశ్న ఉదయించదనీ, ఎందువల్లనంటే పాకిస్తాన్‌లోని జనాభాలో తాము 56 శాతం ఉన్నామనీ ఆయన అన్నారు.

అవామీలీగ్ ఇదివరలో చేసిన తీర్మానాన్ని శ్రీ రెహ్మాన్ పునరుద్ఘాటించారు కాని డిసెంబర్ 7న జరిగే ఎన్నికలకు పదిరోజులు ముందు వెలువడిన యీయన ప్రకటనవల్ల పాకిస్తాన్‌లోని ఉభయ రాష్ట్రాలమధ్య మరింత ఉద్రిక్తతను కలుగజేయవచ్చునని భావిస్తున్నారు.

ఫెడరేషన్ క్రింద తూర్పు పాకిస్తాన్‌కు స్వపరిపాలన ఇవ్వాలని కోరుతూ శ్రీ రహ్మాన్ ఆరు సూత్రాలను పేర్కొన్నారు. పశ్చిమ పాకిస్తాన్‌లో ఉండే కేంద్ర ప్రభుత్వం విదేశ వ్యవహారాలు, రక్షణలపై మాత్రం చూస్తుంది.

తూర్పు పాకిస్తాన్‌లోని ఉప్పెన బాధితులను పాకిస్తానీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని ఆయన విమర్శించారు. అధికారాన్నీ కేంద్రప్రభుత్వం చేతులలో ఉన్నాయనీ, తూర్పు పాకిస్తాన్ ప్రజలు నేడు ఇతర దేశాల ఔదార్యం మాత్రమే జీవిస్తున్నారు ఆయన అన్నారు.

—:o:—

కృష్ణాజిల్లా సైన్స ఫెయిర్

[illegible] నవంబరు 27: ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు కృష్ణా జిల్లా సైన్స ఫెయిర్ జరుగుతుంది.

ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుండి 5 గంటల వరకును ప్రేక్షకులు సందర్శించవచ్చు. 30వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు స్త్రీలకు మాత్రమే ప్రవేశము కల్పించబడినది.

జిల్లాలో అన్ని పాఠశాలల నుండియు పంపబడిన విజ్ఞాన శాస్త్ర నిదర్శనాలు నమూనాలు ఇందులో ప్రదర్శించబడుతుంది.

—:o:—

మంత్రి శ్రీ అప్పలనాయుడు

హైదరాబాద్, నవంబర్ 27: మంత్రి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ అప్పలనాయుడు ఈ నెల 27 న విమానంలో విశాఖపట్నం వెళ్లి 29 న తిరిగి రాజధాని తిరిగివస్తారు.

సుబ్బారాయుడు గోష్ఠికి ప్రత్యేక కానుక
డిసెంబరు 4 విడుదల

మంచి తరుణము!



ఆరంభ పోటీ:
తేది: 29 నవంబరు 1970 ఉ॥ 8-30 గం॥కు
స్థలము: విజయవాడ,

శిక్షణ కావించినవారు:
A. A. E. I., U. P. A. A., A. A. U. I., W. I. A. A., A. A. S. I. మద్రాసు మోటార్ స్పోర్ట్సుక్లబ్, మరియు బెంగళూరు మోటార్ స్పోర్ట్సుక్లబ్, బెంగళూరు వారి సహకారముతో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆటోమోబైల్ అసోసియేషన్
సిజర్స్ సిగరెట్లు తయారీదారులచే నిర్వహణ

కార్యసాధకులకు- సంతృప్తి సిజర్స్ సదా సంతృప్తినిస్తుంది.

S.6207

రెప్పపాటులో ఆగవలసిరావడం, రద్దీ సమయంలో మెల్లిమెల్లిగాపోతూ ఆకస్మాత్తుగా జోరుగా వెళ్లవలసి రావడం నగరాల రోడ్లమీద, రహదారులమీద ప్రతి విమానము జరుగుతూ వుంటుంది. అందుచేత విశ్వసించండి.

స్టేన్‌టైర్
రీట్రెడ్‌లో సురక్షితమైనది



స్టేన్‌టైర్
ఆంధ్ర రబ్బర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
తిరువీధి రోడ్, కోయంబత్తూరు
శాఖలు కలవు
మద్రాసు, వెల్లూరు, తిరుచీరపల్లి, సేలం, ట్యూటికోరిన్ కూనూరు, బెంగుళూరు, మెంగుళూరు, విజయవాడ, సికింద్రాబాదు, ఎర్నాకులం, కోయంబత్తూరు, కాలికట్, తిరుచూరు

స్టేన్‌టైర్ మా విశిష్టత. మీ రిట్రెడ్‌కు మార్గదర్శి

పార్ట్ I ఫస్ ఎం. బి. బి. ఎస్. ఫలితాలు

వాల్తేరు, నవంబరు 27: ఈ అక్టోబరు నెలలో జరిగిన పార్టు I మొదటి సంవత్సరం ఎం. బి. బి. ఎస్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నెంబర్లు:—

పార్టు I పూర్తి పరీక్ష:—
5 33 402 13 19 24 791.

ఇంగ్లీషు:—42 48 308 69 74 81 91 93 98 400 03 06 09 11 20 22 29 32 43 45 49 764 65 66 66—ఎ 72 73 77 82 88 94 97 98—ఎ 812 12ఎ 15 18 19.

ఫిజిక్సు:—1 2 4 7 9 11 14 15 17 18 20 21 22 23 25 28 29 30 34 36 37 38 39 41 42 43 44 47 367 69 71 72 75 84 85 88 92 93 94 95 96 97 98 405 06 07 08 10 12 14 20 26 27 29 35 37 39 41 43 45 46 764 65 66—ఎ 67 71 72 73 75 78 79 80 82 83 89 93 95 98 98—ఎ 8 02 04 07 08 09 11 13 14 16 18.

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును:—13 383 765 ఎ 774 779—ఎ 799 811—ఎ

కెమిస్ట్రీ:—6 9 10 12 17 21 22 24 25 29 30 31 34 43 44 363 64 65 69 71 72 74 75 79 80 84 89 93 94 95 99 403 09 17 18 20 26 36 37 38 769 75 76 78 80 83 86 87—ఎ 90 92 93 97 809 10 11 13 18 19.

ఈ దిగువ నెంబరు ఫలితం తరువాత ప్రకటింపబడును:—415.

నేచురల్ సైన్సు:—3 8 9 13 15 16 19 23 26 27 34 35 37 42 45 46 47 48 363 65 66 70 73 75 76 77 78 82 83 84 89 90 91 98 401 07 09 11 18 21 23 25 26 27 30 32 33 34 38 40 41 42 44 45 46 47 48 765 67 68 69 72 76 78 81 82 83 86 87 87—ఎ 88 92 95 98—ఎ 801 03 05 07 08 16 17.

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును:—2—ఎ 25 417 766.

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు కూడా తరువాత ప్రకటింపబడును:—780—ఎ 807—ఎ.



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226